



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 186 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 12 మార్చి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :186 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 12 MARCH 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



### పార్టీ ఫిరాయింపుల వ్యవహారం...

## కడియం, దానంలకు క్లీన్ చిట్ ఇచ్చిన స్పీకర్

- కడియం, దానంలపై దాఖలైన అనర్హత పిటిషన్లను వేసిన స్పీకర్
- పార్టీ మారినట్టు సరైన ఆధారాలు లేవన్న స్పీకర్
- తాజా తీర్పుతో మొత్తం 10 మంది ఎమ్మెల్యేలకు క్లీన్ చిట్

మిగతా 2లో

## ఇరాన్‌తో యుద్ధం త్వరలో ముగుస్తుంది.. నేనెప్పుడు అనుకుంటే అప్పుడే ఆగిపోతుంది

- ఇరాన్‌లో లక్ష్యాలను ఛేదించామన్న ట్రంప్
- ఇరాన్ వద్ద ఇంకా ఏమీ మిగలలేదని వ్యాఖ్య
- యాక్సియోస్ ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు



పెన్ పవర్ డెస్క్:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. నేను ఎప్పుడు అనుకుంటే అప్పుడు యుద్ధం ఆగుతుందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌లో అన్ని లక్ష్యాలను ఛేదించామని ఆయన వెల్లడించారు. ఇరాన్ వద్ద ఇంకా ఏమీ మిగలలేదని అన్నారు. ఇరాన్‌తో

మిగతా 2లో

## లోక్‌సభ స్పీకర్‌కు ఊరట.. వీగిపోయిన అవిశ్వాస తీర్మానం

- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం తిరస్కరణ
- మూజువాణి ఓటుతో వీగిపోయిన ప్రతిపక్షాల తీర్మానం
- చర్చలో రాహుల్ గాంధీపై అమిత్ షా తీవ్ర విమర్శలు
- చైర్‌లో కూర్చోకుండా కొత్త సంప్రదాయానికి తెరతీసిన ఓం బిర్లా
- స్పీకర్‌ను ఇరుకున పెట్టాలనుకున్న విపక్షాల వ్యూహం విఫలం




మిగతా 2లో

# పాలనలో మార్పు రావాలి.. పరిశుభ్రతపై దృష్టి పెట్టండి

## కలెక్టర్లకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- స్వచ్ఛాంధ్రపై సీరియస్‌గా ఉండాలని, పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని సూచన
- సచివాలయ సిబ్బంది బదిలీలపై కలెక్టర్లకు పూర్తి అధికారాలు
- కౌలు రైతులకు రుణాల మంజూరులో అడ్డంకులు తొలగించాలని ఆదేశం
- పాలనలో డీప్ టెక్ వినియోగం పెంచాలని దిశానిర్దేశం



పెన్ పవర్ డెస్క్:ఆరు జిల్లాల కలెక్టర్లతో సీఎం చంద్రబాబు నిర్వహిస్తున్న కాన్ఫరెన్స్ సమావేశం కొనసాగుతోంది. ఈ సందర్భంగా పలు శాఖల ఉన్నతాధికారులు తమ నివేదికలను ప్రజెంటేషన్ల రూపంలో సమర్పించారు. ఈ సమావేశంలో స్వచ్ఛాంధ్ర, పాలనలో సాంకేతికత వినియోగం, సచివాలయ సిబ్బంది సర్దుబాటు, కౌలు రైతుల సమస్యలపై సీఎం చంద్రబాబు పలు కీలక ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. ఇటీవల తాను కాకినాడ, సామర్లకోటలో పర్యటించినప్పుడు రోడ్ల పక్కన చెత్త కనిపించిందని, కొన్ని ప్రాంతాల్లో స్వచ్ఛాంధ్రపై సీరియస్‌నెస్ కొరవడిందని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్లు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల కోసం నగరాలు, పట్టణాలు ఒకదానికొకటి పోటీ పడాలని సూచించారు. పరిశుభ్రత మన సంస్కృతిలో భాగమని, ఆరోగ్యానికి ఇది చాలా కీలకమని గుర్తుచేశారు. గ్రామ, వార్డు సచివాలయాల్లోని సిబ్బంది సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవడం

మిగతా 2లో

## చంద్రబాబు ఉప ప్రధానా?.. జగన్ రియాక్షన్ వైరల్!

చంద్రబాబు జాతీయ రాజకీయాల్లోకి వెళ్తారంటూ ప్రచారం

ఉప ప్రధాని అవుతారంటూ సోషల్ మీడియాలో ఊహాగానాలు

ఈ వార్తలపై తనదైన శైలిలో స్పందించిన వైఎస్ జగన్

రాష్ట్ర ప్రజలే భరించలేకపోతున్నారు.. దేశం ఏం భరిస్తుంది? అంటూ ఎద్దేవా



పెన్ పవర్ డెస్క్:టీడీపీ అధినేత, సీఎం చంద్రబా బు జాతీ య రాజకీయాల్లోకి వెళ్లి ఉప ప్రధాని అవుతారంటూ జరుగుతున్న ప్రచారంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందించారు. తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాష్ట్ర ప్రజలే చంద్రబాబును భరించలేకపోతు న్నారని, ఇక దేశ ప్రజలు ఎలా భరిస్తారని ఆయన ఎద్దేవా చేశారు ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఓ విలేకరి.. చంద్రబాబు జాతీయ రాజకీయాల్లోకి వెళతారని, ఉప ప్రధాని అవుతారని ప్రచారం జరుగుతోంది కదా అని జగన్‌ను ప్రశ్నించారు. దీనికి జగన్ బదులిస్తూ, “చంద్రబాబు ఉప ప్రధానా? ఎవరు చెప్పినారు సామీ.. గొప్ప సంగతే ఇది. చంద్రబాబును ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలే బరాయించలేకున్నారు.. ఉప ప్రధానిగా దేశ ప్రజలు ఏం బరాయిస్తారు” అంటూ సెటైర్లు వేశారు. ఇటీవల

మిగతా 2లో

## ఉగాదికి సామూహిక గృహప్రవేశాలు.. ఏపీ సీఎం చంద్రబాబు ప్రకటన


- రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల మందికి చేకూరనున్న లబ్ధి
- మున్ముందు విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గిస్తాం..
- కలెక్టర్ల సదస్సులో ఏపీ సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు




మిగతా 2లో

## వివేకా హత్య కేసు.. ట్రయల్ కోర్టుకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు.. సునీత పిటిషన్ కొట్టివేత

- వివేకా హత్య కేసు దర్యాప్తు ముగిసిందని సుప్రీంకోర్టుకు తెలిపిన సీబీఐ
- నాలుగు వారాల్లోగా విచారణను ముగించాలని ట్రయల్ కోర్టుకు సుప్రీం ఆదేశం
- నిందితుల బెయిల్ రద్దు చేయాలన్న సునీత, సీబీఐ పిటిషన్లు డిస్మిస్



మిగతా 2లో

## జగన్ చిట్టా కేంద్ర ప్రభుత్వం వద్ద ఉంది

- జగన్ హయాంలో రాష్ట్రం దివాలా తీసిందన్న అప్పలనాయుడు
- వింత పాలసీలతో ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేశారని మండిపాటు
- జగన్ ప్రభుత్వం మహిళల మాంగల్యాలను తెంపిందని వ్యాఖ్య




పెన్ పవర్ డెస్క్:కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా నాశనం చేసిందంటూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఘాటుగా స్పందిం చారు. జగన్ హయాంలో రాష్ట్రం దివాలా తీసిందని, ఇప్పుడు ఆయన ఆర్థిక వ్యవస్థ గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని మండిపడ్డారు. “జగన్ హయాంలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. చివరకు మున్సిపల్ కార్యాలయాలను కూడా తాకట్టు పెట్టారు. దేశంలో ఎక్కడా లేని వింత పాలసీలతో ఆర్థిక వ్యవస్థను

మిగతా 2లో

## ఇరాన్, అమెరికా యుద్ధాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయానికి ఉపయోగించుకుంటోంది నరేంద్రమోదీ ఆగ్రహం

- ప్రవాస భారతీయుల పరిస్థితి దిగజారేలా కాంగ్రెస్ బాధ్యతారాహిత్య ప్రకటనలు చేస్తోందని ఆగ్రహం
- గల్ఫ్‌లోని పరిస్థితుల కారణంగా మన ఆందోళన సహజమేనన్న ప్రధానమంత్రి
- లక్షలాది మంది భారతీయులు అక్కడ పని చేస్తున్నారన్న మోదీ
- గల్ఫ్ దేశాల్లో ఉన్న భారతీయులను ఒంటరిగా వదలం అన్న నరేంద్ర మోదీ




మిగతా 2లో

## వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ సంక్షోభం...





### కేంద్రం కీలక ప్రకటన



- వంట గ్యాస్‌పై ప్రజల్లో ఆందోళన అవసరం లేదన్న కేంద్రం
- ఎల్పీజీ ఉత్పత్తిని 25 శాతం పెంచాలని చమురు కంపెనీలను ఆదేశం
- ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా చమురు దిగుమతి అవుతోందన్న కేంద్రం

మిగతా 2లో

పెన్ పవర్ డెస్క్:పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో దేశవ్యాప్తంగా వంట గ్యాస్‌పై ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. బుకింగ్ చేసిన రెండున్నర రోజుల్లో వంట గ్యాస్ సిలిండర్ డెలివరీ అవుతుందని తెలిపింది. ఎల్పీజీ ఉత్పత్తిని 25 శాతం పెంచాలని చమురు కంపెనీలను ఇప్పటికే ఆదేశించినట్లు వెల్లడించింది. పెట్రోల్, డీజిల్, ముడి చమురు, వంట గ్యాస్ సరఫరా విషయంలో ఆందోళన అవసరం లేదని తెలిపింది.

## ఎడిటర్ వ్యూ

# వ్యర్థంగా మారిన ధూమపాన ప్రకటనలు

సొలనేసి కుటుంబానికి చెందిన ఒక చిన్న మొక్క ద్వారా తయారీ వల్ల పొగ విడుదల అవుతున్నందు వలన దీనికి 'పొగాకు' అనే పేరు వచ్చింది. దీని ఆకుల నుండి సిగరెట్లు, చుట్టలు తయారు చేస్తారు. దీనిని కొన్ని రకాల తాంబూలాలలో కూడా ఉపయో గిస్తున్నారు. క్రీస్తు పూర్వం 1400 ఏళ్ల నాడే పొగాకు వాడకం మొదలైంది. ఉత్తర, దక్షిణ అమెరికా ప్రాంతాల్లోని స్థానిక తెగల వారు పొగాకును దేవుని కానుకగా పరిగణించే వారు. వేడుకల్లో పొగ తాగేవారు. పొగాకు చుట్టల నుంచి వెలువడే ధూమ మేఘాల ద్వారా తమ ప్రార్థనలు భగవంతుని చేరుకుంటాయని వారు నమ్మేవారు. యూరోపియన్లు అమెరికాలో అడుగు పెట్టడం ప్రారంభ మయ్యాక క్రీస్తుశకం 16వ శతాబ్దం నాటికి పొగాకు క్రమంగా యూరోపియన్ దేశాలకు, ఆ తర్వాత శరవేగంగా ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించింది. బ్రిటిష్ వారి ద్వారా పొగాకు భారత దేశానికి చేరుకుంది. పొగాకు పరిచయం కావడానికి ముందు భారత దేశంలో ఎక్కువగా గంజాయి తోనే పొగ తాగేవారు. ఆధునిక వైద్య పద్ధతులు అందుబాటు లోకి వచ్చిన తొలినాళ్లలో పొగాకును ఔషధంగా పరిగణించే వారు. సిగరెట్ల కంపెనీలు వైద్యులతో వ్యాపార ప్రకటనలు ప్రచారం చేసుకునేవి. 20వ శతాబ్దిలో సగానికి సగం కాలం ఇలాగే గడిచింది. పొగాకు వల్ల క్యాన్సర్ వంటి అనర్థాలు తలెత్తు తున్నట్లు గుర్తించిన తర్వాత పరిస్థితిలో మార్పు వచ్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ సహా పలు అంతర్జాతీయ ఆరోగ్య సంస్థలు పొగాకు వ్యతిరేక ప్రచారం ప్రారంభించాయి. పలు ప్రభుత్వాలు కూడా పొగాకు వాడకంపై ఆంక్షలు అమలులోకి తెచ్చాయి. బొలీవియా మరియు పెరూ పొగాకు జన్మస్థలంగా పరిగణించ బడతాయి. క్రిస్టోఫర్ కొలంబస్ యాత్రల ద్వారా ఐరోపాకు తీసుకు రాబడినట్లు, అలా పొగాకు సాగు క్రమంగా ఉత్తర అమెరికా, చైనా, భారతదేశం, పూర్వ యుఎస్ ఎస్ఆర్ భూభాగంలో, ట్రాన్స్కా కాసియా, ఉజ్బెకిస్తాన్, కజకిస్తాన్, మోల్డోవా, ఉక్రెయిన్, క్రిమియా మరియు క్రాస్నోదర్ భూభాగంలో పెంచడం క్రమానుగతంగా జరిగాయి. ప్రపంచ వ్యాప్తంగా 110 కోట్ల మంది పొగ తాగుతున్నారని, ఏటా పొగాకు కారణంగా 70లక్షల మంది మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది.ప్రపంచం లోనే అత్యధిక శాతం కిరిబాటి దీవిలో మూడులో రెండొంతుల మంది మగవాళ్లు ధూమపానానికి అలవాటు పడ్డారు. మూడొంతుల మంది ఆడవాళ్లు కూడా పొగ తాగుతున్నారు. యూరప్‌లోని మాంటెనెగ్రో దేశంలో 46శాతం మంది ప్రజలకు పొగతాగే అలవాటుంది. గ్రీస్‌లో 50శాతం మంది మగవాళ్లు, 35శాతం మంది ఆడవాళ్లు ధూమపానం చేస్తారు. ప్రపంచం లోనే అత్యధికంగా ఈస్ట్ తైమూర్‌లో 80శాతం మంది మగవాళ్లు పొగ తాగుతారు. కానీ 6శాతం మంది ఆడవాళ్లకు మాత్రమే ఆ అలవాటుంది. రష్యాలో 15ఏళ్లు పైబడిన మగవాళ్లలో 60శాతం మంది పొగ తాగుతున్నారు. 23శాతం మంది మహిళలకు ఆ అలవాటుంది. ఇక తక్కువగా పొగ తాగేవారు ఉండే దేశాలు...ఘనా, ఇథియోపియా, నైజీరియా, ఎరిత్రియా, పనామా... ఈ ఐదు దేశాలూ అతి తక్కువగా పొగ తాగే దేశాల జాబితాలో ముందు వరుసలో ఉన్నాయి. ఆఫ్రికాలో 14శాతం మంది మాత్రమే పొగ తాగుతారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. ఇటీవలి కాలంలో అవగాహన కార్యక్రమాల ఫలితంగా భారత దేశంలో పొగతాగే వారి సంఖ్య 33.8 శాతం నుంచి 23 శాతానికి తగ్గినట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. సిగరెట్లు, బీడీలు, సిగార్లు, హుక్కా వంటి ధూమపానం, గుట్కా నమలడం కోసం పొగాకును వివిధ రకాలుగా విక్రయిస్తారు. నికోటిన్ అనేది పొగాకులో ఉండే ప్రధాన విష పదార్థం. ఇది ధూమపానం వ్యసనానికి దారితీస్తుంది. పొగాకును ఏ రూపంలో తీసుకున్నా నష్టాలే అధికం. పొగాకు శరీర అవయవాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఊపిరి తిత్తులకు ముప్పు వాటిల్లి ఎంఫసియా, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ ఫల్మనరీ డిసీజ్ లాంటి ప్రమాదకరమైన వ్యాధులు సోకుతాయి. మెదడులో రక్త ప్రసరణకు అంతరాయం ఏర్పడుతుంది. గొంతు కేన్సర్, గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా పీల్చేవారికీ కూడా ప్రమాదమే. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక మరణాలకు కారణమవుతున్న కేన్సర్‌లు, గుండె జబ్బులు, నాన్-కమ్యూనికెబుల్ వ్యాధులు (ఎన్‌సిడిలు) వంటి దీర్ఘకాల శ్వాసకోశ వ్యాధులు ధూమపానం వలనే సంభవిస్తాయి. పొగాకు తాగేవారు శ్వాస సంబంధిత సమస్యలను కలిగి ఉంటారు ఎందుకంటే, పొగాకు ఊపిరి తిత్తులను పూర్తిగా ప్రమాదానికి గురి చేస్తుంది. అంతేకాకుండా, వీరిలో అధిక శ్లేష్మంతో కూడిన దగ్గు కూడా వస్తుంది. 80% కంటే ఎక్కువ ఊపిరితిత్తుల క్యాన్సర్ మరణాలకు ధూమపానం కారణమని తెలింది. సిగరెట్లలో 70కి పైగా హానికరమైన క్యాన్సర్ కలిగించే రసాయనాలు ఉంటాయి. కో విడ్ మహమ్మారి విజృంభించిన నేపథ్యంలో పొగ త్రాగడం చాలా వరకు తగ్గింది. పొగ తాగడం నేరుగా ఊపిరి తిత్తుల పై ప్రభావం చూపే విషయం వల్ల భయం ప్రధాన కారణం అయితే, లాక్ డౌన్ కట్టుదిట్టమైన చర్యల వల్ల షాపులు ఎక్కువ సమయం మూసి ఉండడం, ఇళ్లనుండి బయటికి వెళ్ళలేక పోవడం ధూమపానానికి ప్రతిబంధకాలుగా మారడం పొగాకు వాడకం తగ్గడానికి కొన్ని కారణాలు.

# పాలనలో మార్పు రావాలి.. పరిశుభ్రతపై దృష్టి పెట్టండి

- మొదటి పేజీ తరువాయి
లేదని, ముఖ్యంగా మహిళా పోలీసుల సేవలు వృథా అవుతున్నాయని సీఎం పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, అవసరాన్ని బట్టి సిబ్బందిని ఆర్ అండ్ బి, హెల్త్, మున్సిపల్ వంటి ఇతర శాఖలకు సర్దుబాటు చేసే పూర్తి అధికారాలను కలెక్టర్లకు అప్పగిస్తున్నట్టు ప్రకటించారు. సిబ్బంది బదిలీలు సిఫార్సుల ఆధారంగా కాకుండా, రేషనలైజేషన్ ప్రకారమే పారదర్శకంగా జరగాలని స్పష్టం చేశారు.కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయడంలో ఎలాంటి నిబంధనలు అడ్డంకిగా ఉన్నా వాటిని వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయంతో పాటు ఉద్యాన, పశుసంవర్ధక రంగాల వైపు రైతులను ప్రోత్సహించాలన్నారు. యూరియా వాడకాన్ని తగ్గించేందుకు నానో యూరియాను ఉచితంగా అందించే అవకాశాన్ని పరిశీలించాలని, దీనిపై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని సూచించారు. ఈ నెల 16, 17, 18, 23, 24, 25 తేదీల్లో 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు.పాలనలో ఏఐ, బ్లాక్ చైన్, ఐఓటీ వంటి డీప్ టెక్నాలజీ వినియోగాన్ని పెంచడం ద్వారా వేగంగా, తక్కువ వ్యయంతో ఫలితాలు సాధించవచ్చని సీఎం తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగానికి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని తప్పనిసరి అర్హతగా చేర్చాలని సాధారణ పరిపాలన శాఖను ఆదేశించారు. ప్రతి జిల్లాలో హెచ్ఆర్ ఇనిస్టిట్యూట్, ఆర్టీజీఎస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకుని పనితీరును మెరుగుపరుచుకోవాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

## వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ సంక్షోభం... కేంద్రం కీలక ప్రకటన

- మొదటి పేజీ తరువాయి
కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. దేశవ్యాప్తంగా ఇంధన సరఫరా సజావుగా సాగేలా చూడాలని సూచించింది. దేశీయ అవసరాలకు కావాల్సిన ముడి చమురులో 75 శాతానికి పైగా హోర్ముజ్ జలసంధికి సంబంధం లేని ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపింది. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీలు, చీఫ్ సెక్రటరీలను ఆదేశించింది.గ్లోబల్ షిప్పింగ్ మార్గాల్లో ఆటంకాలు ఉన్నప్పటికీ, భారత్‌కు ముడి చమురు దిగుమతులు నిరంతరాయంగా అందుతున్నాయని కేంద్ర పెట్రోలియం శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

భారత్‌కు చమురు తీసుకువచ్చే అదనపు కార్గో షిప్‌లు కూడా వస్తున్నాయని వెల్లడించారు. పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతున్నప్పటికీ మన దేశంలో ఇంధన అవసరాలకు ఎలాంటి ఇబ్బంది లేదని, వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

# లోక్‌సభ స్పీకర్‌కు ఊరట.. వీగిపోయిన అవిశ్వాస తీర్మానం

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. సుమారు 13 గంటల పాటు జరిగిన సుదీర్ఘ చర్చ అనంతరం, తీవ్ర గందరగోళం మధ్య తాత్కాలిక స్పీకర్ జగదాంబికా పాల్ నిర్వహించిన మూజువాణి ఓటుతో ఈ తీర్మానాన్ని తిరస్కరించారు. అవిశ్వాసంపై హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇస్తున్న సమయంలో ప్రతిపక్షాలు తీవ్ర నినాదాలతో సభను అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.స్పీకర్ ఓం బిర్లా పక్షపాతంతో, ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ ఎంపీ మహ్మద్ జావేద్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీనికి 118 మంది విపక్ష ఎంపీలు మద్దతు తెలిపారు. నిన్న చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్, ఇది వ్యక్తిగతంగా బిర్లాను లక్ష్యం చేసుకోవడానికి కాదని, పార్లమెంట్ గౌరవాన్ని కాపాడటానికే అని పేర్కొన్నారు. దీనికి బదులిచ్చిన పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, స్పీకర్ పనితీరును గట్టిగా సమర్థించారు.అయితే, చర్చకు సమాధానమిచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రతిపక్షాల ఆరోపణలను తీవ్రంగా తిప్పికొట్టారు. స్పీకర్ స్థానం అత్యంత పవిత్రమైందని, ఆయన నిర్ణయాలను సుప్రీంకోర్టులో సైతం ప్రశ్నించలేమని స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో, నేటి కాంగ్రెస్ మిత్రపక్షాలైన సమాజ్‌వాదీ పార్టీ, కమ్యూనిస్టు పార్టీలే స్పీకర్లపై అవిశ్వాసం పెట్టాయని గుర్తుచేశారు. ఆ సమయంలో స్పీకర్లు చైర్‌లోనే కూర్చోగా, ఈసారి ఓం బిర్లా మాత్రం తీర్మానంపై నిర్ణయం వెలువడే వరకు చైర్‌లో కూర్చోకుండా కొత్త పార్లమెంటరీ సంప్రదాయానికి శ్రీకారం చుట్టారని ప్రశంసించారు.

ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అమిత్ షా లక్ష్యంగా చేసుకున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నప్పుడు రాహుల్ తరచూ విదేశీ పర్యటనలకు వెళ్తారని, బడ్జెట్, మహిళా రిజర్వేషన్ బిల్లు వంటి కీలక చర్చల్లో పాల్గొనడానికి ఎందుకు ఇష్టపడరని ప్రశ్నించారు. "సమావేశాలు వచ్చినప్పుడల్లా ఆయన విదేశీ పర్యటనలు ప్లాన్ చేసుకుంటారు. మరి విదేశాల నుంచి ఇక్కడ మాట్లాడతారా?" అని ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.మొత్తం మీద స్పీకర్‌ను ఇరుకున పెట్టాలనుకున్న ప్రతిపక్షాల వ్యూహం ఫలించలేదు. పైగా ప్రభుత్వ ఎదురుదాడితో ప్రతిపక్షాలే ఆత్మరక్షణలో పడినట్లు కనిపించింది. ఈ పరిణామం విపక్షాలకు రాజకీయంగా ఇబ్బందికరంగా మారింది.

# ఇరాన్, అమెరికా యుద్ధాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయానికి ఉపయోగించుకుంటోంది

ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధాన్ని కాంగ్రెస్ పార్టీ మన దేశంలో రాజకీయానికి ఉపయోగించుకుంటోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళ పర్యటనలో ఉన్న ఆయన ఎర్నాకులంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, పశ్చిమాసియా దేశాల్లోని ప్రవాస భారతీయుల పరిస్థితి మరింత దిగజారేలా రెచ్చగొట్టే, బాధ్యతారాహిత్య ప్రకటనలు చేస్తోందని కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు.గల్ఫ్‌లోని పరిస్థితుల కారణంగా మనం ఆందోళన చెందడం సహజమేనని, అక్కడ లక్షలాది మంది భారతీయులు పని చేస్తున్నారని గుర్తు చేశారు. కానీ ఇక్కడ అధికారంలో ఉన్నది బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే అని అందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. మన పౌరులు విదేశాల్లో చిక్కుకున్నప్పుడల్లా వారి క్షేమం కోసం వనరులన్నీ ఉపయోగిస్తుంటామని అన్నారు. మన పౌరులను ఎప్పుడూ ఒంటరిగా వదిలేసేది లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లోని మన వారికి అవసరమైన సహాయం అందేలా ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని వెల్లడించారు. అక్కడి మన దేశ రాయబార కార్యాలయాలు మన పౌరులకు 24 గంటలు అందుబాటులో ఉంటున్నాయని తెలిపారు. మన మిత్ర దేశాలు భారతీయులను జాగ్రత్తగా చూసుకుంటున్నట్లు తెలిపారు. ఇలాంటి సంక్షోభ సమయంలో కాంగ్రెస్ పార్టీ మాత్రం రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేలా కాంగ్రెస్ పార్టీ మాట్లాడటం దురదృష్టకరమని అన్నారు. ఈ ప్రచారం కోసం వారు అవసరమైతే రీల్స్ కూడా చేస్తారేమోనని ఎద్దేవా చేశారు. ఆత్మనిర్భర్ భారత్‌ను నిర్మించేందుకు, మేకిన్ ఇండియాను బలోపేతం చేయడానికి పెట్రోలియం రంగాన్ని విస్తరించడం ఎంతో కీలకమని అన్నారు. ఈ యుద్ధం స్వావలంబన అవశ్యకతను మరోసారి నొక్కి చెప్పిందని అన్నారు.

# పార్టీ ఫిరాయింపుల వ్యవహారం... కడియం, దానంలకు క్లీన్ చిట్ ఇచ్చిన స్పీకర్

తెలంగాణ రాజకీయాల్లో గత కొంతకాలంగా ఉత్కంఠ రేపుతున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల వ్యవహారానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ తెరదించారు. అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలపై దాఖలైన అనర్హత పిటిషన్లను ఆయన కొట్టివేస్తూ, వీరికి క్లీన్ చిట్ ఇచ్చారు. వీరిద్దరూ అధికారికంగా పార్టీ మారినట్లు సరైన ఆధారాలు లేవని, ఈ కారణంగా వారిపై అనర్హత వేటు వేయలేమని స్పీకర్ తన తీర్పులో స్పష్టం చేశారు. ఈ అంశంపై రేపు (గురువారం) సుప్రీంకోర్టులో విచారణ జరగాల్సి ఉంది. కోర్టు విచారణకు ముందు రోజు ఈ వ్యవహారంపై స్పీకర్ తన విచారణను ముగించి, తీర్పులను వెలువరించారు. దానం, కడియంలతో పాటు పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న మొత్తం 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడం గమనార్హం. ఫిర్యాదుదారులు సమర్పించిన ఆధారాలు వారిని అనర్హులుగా ప్రకటించడానికి సరిపోవని స్పీకర్ తన తీర్పులో పేర్కొన్నారు. అయితే, స్పీకర్ నిర్ణయంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు ఎలా స్పందిస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## వివేకా హత్య కేసు.. ట్రయల్ కోర్టుకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు.. సునీత పిటిషన్ కొట్టివేత

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణలో అత్యున్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు దర్యాప్తు ప్రక్రియ ముగిసిందని సుప్రీంకోర్టుకు సీబీఐ తెలిపింది. ధర్మాసనం ఈ కేసుపై స్పందిస్తూ, విచారణను వేగవంతం చేయాలని ట్రయల్ కోర్టుకు స్పష్టమైన గడువు విధించింది. సుప్రీంకోర్టులో జరిగిన విచారణ సందర్భంగా సీబీఐ తరఫు న్యాయవాది కీలక ప్రకటన చేశారు. ఈ కేసులో ఇప్పటికే మూడవ సప్లిమెంటరీ (అదనపు) ఛార్జిషీట్‌ను దాఖలు చేశామని, దీంతో తమ వైపు నుంచి దర్యాప్తు ప్రక్రియ పూర్తయిందని న్యాయస్థానానికి వివరించారు. దర్యాప్తు ముగిసిన నేపథ్యంలో, నిందితుల బెయిల్ రద్దు చేయాలని కోరుతూ గతంలో సీబీఐ, వివేకా కుమార్తె సునీత దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ అవసరం లేదని భావించిన ధర్మాసనం, వాటిని డిస్మిస్ చేసింది.

అయితే, తాము లేవనెత్తిన కొన్ని కీలక అంశాలపై సీబీఐ సరైన దర్యాప్తు చేయలేదని సునీత తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ధర్మాసనం... కేసులోని అంశాలు లేదా ఆధారాలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే నేరుగా ట్రయల్ కోర్టునే ఆశ్రయించాలని సూచించింది. సెక్షన్ 207 కింద ట్రయల్ కోర్టులో దాఖలైన అన్ని పిటిషన్లను పరిశీలించి, విచారణను పూర్తి చేయాలని ఆదేశించింది.

ఈ కేసులో జాప్యాన్ని నివారించేందుకు సుప్రీంకోర్టు ఒక కీలక కాలపరిమితిని విధించింది. ట్రయల్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న అన్ని పిటిషన్లపై నాలుగు వారాల్లోగా విచారణ ముగించి, తగిన తీర్పు వెలువరించాలని ఆదేశించింది. అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ ఒక నెల గడువుతో, వివేకా హత్య కేసులో రాబోయే 30 రోజులు అత్యంత కీలకం కానున్నాయి. ప్రధాన నిందితులు, కుట్రదారుల విషయంలో ట్రయల్ కోర్టు ఎటువంటి నిర్ణయం తీసుకోబోతుందనేది ఇప్పుడు రాజకీయ వర్గాల్లోనూ ఆసక్తికరంగా మారింది.

# ఉగాదికి సామూహిక గృహప్రవేశాలు..

ఆంధ్రప్రదేశ్ లో ఉగాది కానుకగా సామూహిక గృహప్రవేశ కార్యక్రమం నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2.50 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందని ఆయన తెలిపారు. ఈ మేరకు ఈ రోజు సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ పాలనలో గడిచిన 20 నెలల్లో కీలకమైన పాలనా మార్పులు తీసుకొచ్చినట్లు చెప్పారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు తీసుకొచ్చామని గుర్తుచేశారు. ప్రభుత్వం తీసుకొచ్చే విధానాలు, పథకాలు దీర్ఘకాలంలో ప్రభావం చూపిస్తాయని.. సూపర్ సిక్స్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలని, పథకాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని కలెక్టర్లకు సీఎం చంద్రబాబు సూచించారు. నిర్దేశిత లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రభావవంతంగా, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా అమలు చేయాలని చెప్పారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో విద్యుత్ చార్జీలను మరింత తగ్గిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ట్రూఅప్ పేరిట ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపారని చంద్రబాబు విమర్శించారు. కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టాక ట్రూడౌన్ చేశామని, విద్యుత్ చార్జీల భారం మరింత తగ్గించేందుకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

# చంద్రబాబు ఉప ప్రధానా?.. జగన్ రియాక్షన్ వైరల్!

- మొదటి పేజీ తరువాయి
సోషల్ మీడియాలో చంద్రబాబు జాతీయ రాజకీయ ప్రవేశంపై విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తన పదవిని వదులుకుని రాజ్యసభకు వెళ్లవచ్చనే వార్తల నేపథ్యంలో చంద్రబాబు కూడా అదే తరహాలో ఏపీ సీఎం పదవిని వదిలి కేంద్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఈ క్రమంలోనే ఆయన ఉప ప్రధాని అవుతారనే ప్రచారం కూడా జోరందుకుంది. ఈ ప్రచారంపై జగన్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# జగన్ చిట్టా కేంద్ర ప్రభుత్వం వద్ద ఉంది

- మొదటి పేజీ తరువాయి
ఛిన్నాభిన్నం చేశారు" అని కలిశెట్టి ఆరోపించారు. జగన్ చిట్టా మొత్తం కేంద్రం వద్ద ఉందని, ఆయన ఢిల్లీకి లేఖలు రాసినా ప్రయోజనం ఉండదని అన్నారు.ఐదేళ్ల పాలనలో నకిలీ మద్యం విక్రయాల ద్వారా జగన్ ప్రభుత్వం మహిళల మాంగల్యాలను తెంపిందని కలిశెట్టి విమర్శించారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా జగన్ ఇప్పుడు సంస్కరణల గురించి మాట్లాడుతున్నారని, ఆయన ప్రెస్ మీట్లు పెట్టుకోవచ్చు కానీ ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని హితవు పలికారు.డిప్యూటీ సీఎం చెప్పినట్టు పవన్ కల్యాణ్ చెప్పినట్లుగా భవిష్యత్తు తరాల సంపద కోసం చంద్రబాబు పాలన అవసరమని, అందుకే కూటమి ప్రభుత్వం ఏర్పడిందని కలిశెట్టి పేర్కొన్నారు. పవన్ వ్యాఖ్యలతో జగన్ గుండెల్లో గుబులు మొదలైందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఒకటో తేదీనే జీతాలు, పింఛన్లు ఇస్తోందని.. తల్లికి వందనం, ఉచిత బస్సు, గ్యాస్ సిలిండర్ వంటి పథకాలతో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని స్పష్టం చేశారు. ఎన్డీయే కూటమిపై అనవసర ఆరోపణలు చేయడం జగన్ మానుకోవాలని ఆయన హెచ్చరించారు.

## ఇరాన్‌తో యుద్ధం త్వరలో ముగుస్తుంది.. నేనెప్పుడు అనుకుంటే అప్పుడే ఆగిపోతుంది

- మొదటి పేజీ తరువాయి
త్వరలో యుద్ధం ముగుస్తుందని వ్యాఖ్యానించారు. యాక్సియోస్‌తో ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, నేను ఎప్పుడు యుద్ధం ముగియాలనుకుంటే అప్పుడే ముగుస్తుందని అన్నారు. తమ ఆపరేషన్‌లో ఇరాన్ లక్ష్యాలను అన్నింటిని ఛేదించామని అన్నారు. మరోవైపు, ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ అంతకుముందు రోజు చేసిన వ్యాఖ్యలు విరుద్ధంగా ఉన్నాయి. అవసరమైనంత వరకు, తమ లక్ష్యాలను సాధించే వరకు యుద్ధం కొనసాగుతుందని కాట్జ్ తెలిపారు. ఈ ఆపరేషన్‌ను ఇంత సమయంలో ముగించాలనే కాలపరిమితి ఏదీలేదని తెలిపారు.

# వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్‌పై చీటింగ్ కేసు: చర్చి ట్రస్ట్ పేరుతో రూ. 25 లక్షల మోసం

వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్ మరోసారి చట్టపరమైన చిక్కుల్లో చిక్కుకున్నారు. చర్చి ట్రస్ట్ పునరుద్ధరణ పేరుతో భారీ మొత్తంలో డబ్బు తీసుకుని మోసం చేశారనే ఆరోపణలపై విజయవాడలోని సూర్యారావుపేట పోలీసులు ఆయనపై చీటింగ్ కేసు నమోదు చేశారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.కేసు వివరాల్లోకి వెళితే, కాకినాడకు చెందిన సీబీఎన్సీ (CBNC) చర్చి ట్రస్ట్ సభ్యులు, దాని రెన్యువల్ కోసం 2021లో అప్పటి ఎంపీ నందిగం సురేశ్‌ను ఆశ్రయించారు. ఈ పని పూర్తి చేయడానికి సురేశ్ రూ. 25 లక్షలు డిమాండ్ చేశారని, ఆ మేరకు ఉద్దండరాయునిపాలెంలోని ఆయన నివాసంలో నగదు అందజేసినట్లు బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే, ఏళ్లు గడుస్తున్నా పని పూర్తి కాకపోవడంతో పాటు, ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే ఆయన తమను బెదిరింపులకు గురిచేశారని ట్రస్ట్ సభ్యుడు ఆరోపించారు.బాధితుడి ఫిర్యాదును స్వీకరించిన సూర్యారావుపేట పోలీసులు, మాజీ ఎంపీపై సెక్షన్ 318(4) (చీటింగ్), 351(2) (నేరపూరిత బెదిరింపు) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇప్పటికే అమరావతి భూముల వ్యవహారం, గతంలో జరిగిన దాడుల కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొని, జైలు నుంచి విడుదలైన నందిగం సురేశ్‌కు, ఈ తాజా చీటింగ్ కేసు రూపంలో కొత్త తలనొప్పి మొదలైంది.

# ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోండి



- హార్టికల్చర్ అసిస్టెంట్ ధనలక్ష్మి.
- రైతులు ప్రభుత్వ పథకాలు పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి..

**హుకుంపేట పెన్ పవర్ మార్చి 11 :** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం మండల కేంద్రంలో హార్టికల్చర్ అసిస్టెంట్. ధనలక్ష్మి రైతులతో మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రతి ఒక్క రైతు చేయించుకోవాలని తద్వారా ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలను రైతులు నేరుగా వారు ఖాతాలలో పొందొచ్చని ఆమె అన్నారు హుకుంపేటలో శతకం పట్టు వీధిలో దాదాపు 60 మంది రైతులకు రిజిస్ట్రేషన్ చేశామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో పిసా కమిటీ కాసుల గోవింద్. మరియు రైతులు పాల్గొన్నారు

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా


## ఒకే కొమ్మపై 150కి పైగా పనసకాయలు -- దుచ్చరపాలెంలో అరుదైన దృశ్యం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 11:** గూడెం కొత్తవీధి మండలం రింతాడ పంచాయతీ పరిధిలోని దుచ్చరపాలెం గ్రామంలో అరుదైన దృశ్యం కనిపించింది. గ్రామానికి చెందిన గుమ్మాల రాంబాబు ఇంటి పెరట్లో ఉన్న పనస చెట్టులో ఒకే కొమ్మపై సుమారు 150కి పైగా పనసకాయలు కాశాయి. చెట్టులో ఓకే కొమ్మకు ఇంత భారీగా కాయలు ఏర్పడడం గ్రామస్తులను ఆశ్చర్యపరుస్తోంది. స్థానికులు దీన్ని ఆసక్తిగా తిలకిస్తున్నారు.

# సొంత పార్టీలో కుంపట్లు.. బగ్గుమంటున్న వర్గ విబేదాలి

- మంత్రి వర్సెస్ మాజీ ఎమ్మెల్యేల మధ్య రగులుతున్న రాజకీయ చదరంగం.
- మంత్రి పిఏపై కేసులో మాజీ ఎమ్మెల్యే హస్తం.
- తనపై రావాలనే ఆరోపణలు చేస్తున్నారు, అధిష్టాన దృష్టిలో పడతాను.. మాజీ ఎమ్మెల్యే.





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. మార్చి 11 :** పార్వతీపురం మన్యం జిల్లాలోని సాలూరు టీడీపీలో తారాస్థాయికి చేరిన వర్గ విభేదాలు. సొంత పార్టీ నేతలే శత్రువులుగా కత్తులు నూరుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రస్తుత సాలూరు శాసన సభ్యురాలు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాజీ ఎమ్మెల్యే బంజ్ దేవ్ ల మధ్య వర్గపోరు నెలకొంది. మంత్రి సంధ్యరాణి పర్సనల్ పిఏ సతీష్ పై గత కొన్ని నెలల క్రితం ఓ మహిళా అత్యాచారం కేసు పెట్టింది. అయితే అమే మాజీ ఎమ్మెల్యే బంజ్ దేవ్ అనుచరరాలలో ఒకరుగా వెల్లడవ్వడమే కాకుండా మంత్రి పిఏపై కేసు పెట్టిన రోజున బంజ్ దేవ్ తో ఫోన్ లో సంభాషణ చేసినట్లు కాల్ డేటా ఆధారం లభించడంతో బుధవారం మాజీ ఎమ్మెల్యే భంజ్‌దేవ్ ఇంటికి పోలీసులు వెళ్ళి కాల్ డేటా అంశంపై విచారణ చేసారు. పీఏ బాధితురాలు భంజ్‌దేవ్‌తో ఫోన్‌లో మాట్లాడిందని, కేసు వెనుక భంజ్‌దేవ్ పాత్ర ఉందన్న కోణంలో ప్రశ్నించిన పోలీసులు విచారించగా చాలామంది బాధితులు తనకు ఫోన్ చేస్తారని, ఆ కాల్ డేటాతో తనని కేసులలో ఇరికిస్తారా అని పోలీసులను ప్రశ్నించారు భంజ్‌దేవ్.తనపై ఇలా అక్రమంగా నిందలు వెయగయడమే కాకుండా తన పిఏని కాపాడడం కోసం సీనియర్ నాయుకులను అనుమానించి, అవమానిస్తారా అంటూ బంజ్ దేవ్ మండిపడుతూ ఇదంతా మంత్రి గుమ్మడి సంధ్యారాణి తనపై బురద జల్లడం కోసమే ఇలాంటి చర్యలకు పాల్పడుతొందని మంత్రి సంధ్యారాణి తీరుపై పార్టీ అధిష్టానంతో దృష్టికి తీసుకేల్తానని భంజ్ దేవ్ వెల్లడించారు.

# ఆదివాసీలకు కూటమి ప్రభుత్వంలో భద్రత కరువు

**గిరిజనులపై దాడి జరిగిందని ఫిర్యాదు చేసిన ఎఫ్ఐఆర్ నమోదు చేయనివ్వకుండా పెత్తందారులకు కొమ్ము కాసిన కూటమి ప్రభుత్వం.**

**ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 11.** అల్లూరిజిల్లా, చింతపల్లి మండలం, జలగలగెడ్డ గ్రామానికి చెందిన గిరిజనులపై జరిగిన పెత్తందార్ల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆరబీరు సుభద్ర పేర్కొన్నారు. ఆదివాసీలపై దాడికి పాల్పడ్డ బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలని రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి ఆమె డిమాండ్ చేశారు. గిరిజనులపై దాడి చేసిన వారి పట్ల పోలీసులు ప్రేమ చూపుతుండడం సరికాదని, బాధ్యులను వెంటనే అరెస్టు చేయకపోతే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. జలగలగెడ్డ గిరిజనులపై జరిగిన దాడిని ఖండిస్తూ బుధవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వంలో ఆదివాసీలకు భద్రత లేదని పెత్తందారులు దాడులు చేస్తుంటే ప్రభుత్వం వాళ్లకు అండగా ఉండడం సరికాదన్నారు. తమపై దాడి జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా తాత్సారం చేయడమే కూటమి ప్రభుత్వంలో గిరిజనులకు రక్షణ లేదనడానికి ప్రత్యక్ష సాక్ష్యం అన్నారు. తమకు రక్షణ కల్పించండి అని ధర్నా చేస్తున్న సరే కనీసం కూటమి ప్రభుత్వంలో స్పందన లేకపోవడం దుర్మార్గమన్నారు. ఆదివాసీలు అంటే గొప్ప గొప్ప ప్రసంగాలు దంచికొట్టే నాయకులంతా ఎందుకు మాట్లాడటం లేదన్నారు. పెత్తందారులకు కొమ్ము కాస్తూ ఆదివాసిలపై దాడులు చేయడానికి ప్రభుత్వమే ప్రోత్సహిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి దాడికి కారకులైన వారిని అరెస్టు చేయాలని మంజూరు చేసిన రోడ్డును వెంటనే నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# మత్స్యగెడ్డలో లభ్యం కాని గల్లంతైన వ్యక్తి ఆచూకీ





- రెండవ రోజు చీకటి పడడంతో గాలింపు చర్యలు నిలుపుదల.
- మండల తహసీల్దార్ భాస్కర అప్పారావు, ఆర్ఐ భాస్కర్ రావు.
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన టీడీపీ మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ సంధ్య.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 10.** ముంచంగిపుట్టు మండలం, సుజనకోట పంచాయతీ, కుమ్మరిపుట్టు మత్స్యగెడ్డలో గల్లంతైన వంతాల గోపీనాథ్ ఆచూకీ రెండవ రోజు లభ్యం కాలేదు. గత రెండు రోజులుగా నాటు పడవ సహాయంతో ముమ్మరంగా గాలింపు చర్యలు చేస్తున్నప్పటికీ మృతదేహం లభ్యం కాలేదని కుటుంబం సభ్యులు పేర్కొన్నారు. గోపీనాథ్ సోమవారం ఉదయం మత్స్యగెడ్డలో కాలు జారీ గల్లంతైన విషయం తెలిసిందే. మంగళవారం ఉదయం నుండి గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ మృతదేహం లభ్యం కాకపోవడంతో చీకటి పడటంతో గాలింపు చర్యలు నిలుపుదల చేశారు. గల్లంతైన గోపీనాథ్ గాలింపు చర్యలలో మండల తహసిల్దార్ భాస్కర్ అప్పారావు రెవెన్యూ ఆర్ ఐ భాస్కరరావు, పంచాయతీ సర్పంచ్ వెంగడ రమేష్, విఆర్ఓ అనిల్ కుమార్ లు దగ్గర ఉండి గాలింపు చర్యలను పర్యవేక్షించారు. గల్లంతైన గోపీనాథ్ కుటుంబ సభ్యులకు మండల దేశం పార్టీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ పరామర్శించి ఓదార్చి ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఘటన స్థలాని ఆమే పరిశీలించారు. బుధవారం చీకటి పడడంతో గాలింపు చర్యలు నిలుపుదల చేశారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# కేజీహెచ్‌లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం






**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 11 :** విశాఖపట్నంలోని కేజీహెచ్ సిఎస్ఆర్ బ్లాక్‌లో అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన రక్షణ, నివారణ చర్యలపై అవగాహన కార్యక్ర మాన్ని బుధవారం నిర్వహించారు. ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలా స్పందించాలి, ఎలాం టి జాగ్రత్తలు పాటించాలి అనే అంశాలపై సిబ్బం దికి శిక్షణ ఇచ్చారు. స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా అగ్నిమాపక శాఖ అధి కారులు ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. అగ్ని ప్రమాదాలు చోటుచేసుకున్నప్పు డు వెంటనే తీసుకోవాల్సిన చర్యలు, అగ్నిమా పక పరికరాల వినియోగం, అత్యవసర పరిస్థి తుల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధానంపై వివరించారు.

ఈ కార్యక్రమాన్ని కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. వాణి ఆధ్వర్యంలో థియరీతో పాటు ప్రాక్టి కల్ విధానంలో నిర్వహించారు. కార్యక్రమంలో కేజీహెచ్ అడ్మినిస్ట్రేటర్ డా. ఆర్.వి. రమణ, అసిస్టెంట్ డైరెక్టర్ డా. ఆర్.యస్. సమత, ఎలక్ట్రికల్ మరియు సివిల్ అసిస్టెంట్ ఇంజినీర్లు భరత్, కిరణ్ పాల్గొన్నారు.

అలాగే కేజీహెచ్ నర్సింగ్ సిబ్బంది, సెక్యూరిటీ, శానిటేషన్ విభాగం సిబ్బంది, ఫెసిలిటీ మేనేజర్ అప్పారావు తదితరులు ఈ అవగాహన కార్యక్ర మంలో పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా అగ్ని ప్రమాదాలపై సిబ్బందిలో అవగాహన పెంపొం దించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## గిరిజన విద్యార్థులకు పదవ తరగతి పరీక్షా సామగ్రి పంపిణీ

- ధైర్యంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చిన జేసీ



**స్టాఫ్ రిపోర్టర్ పెన్నుపవర్, పార్వతీపురం. మార్చి 11 :** పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరుకానున్న గిరిజన విద్యార్థులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో పరీక్షా సామగ్రి కిట్లను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి తెలిపారు. జిల్లా యంత్రాంగం, ఐటిడిఎ సంయుక్త ఆధ్వర్యంలో ఐసీఐసీఐ బ్యాంక్ సౌజన్యంతో జిల్లాలోని గిరిజన సంక్షేమ విద్యాసంస్థల్లో చదువుతున్న 1815 మంది విద్యార్థులకు ఉచితంగా పరీక్షా కిట్ల పంపిణీ కార్యక్రమం ఆయన ఛాంబరులో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి ప్రత్యేక చొరవతో, గిరిజన విద్యార్థులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కిట్ ద్వారా ప్రతి విద్యార్థికి అవసరమైన రైటింగ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, ఎరేజర్, షార్పనర్, జ్యామెట్రీ బాక్స్ మరియు లాంగ్ స్కేలుతో కూడిన పూర్తిస్థాయి కిట్‌ను అందిస్తున్నట్లు చెప్పారు. సి.ఎస్.ఆర్ నిధులతో ఉచితంగా కిట్లను అందజేసిన ఐసీఐసీఐ బ్యాంక్ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. గిరిజన విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరుకావాలని, పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టి, మీ తల్లిదండ్రులకు మరియు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఐసీఐసీఐ బ్యాంక్ రీజినల్ హెడ్ సత్యనారాయణ రెడ్డి, ఐటిడిఎ ఏపీఓ పి.మురళీధర్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎ.విజయశాంతి, బ్యాంక్ ప్రతినిధులు, ఇతర అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్రాస్ ప్రోగ్రాం జండా ఊపి ప్రారంభించిన ఎం.పి.పి. ఇప్పిలి వెంకటనరసమ్మ



**చీపురుపల్లి పెన్ పవర్ మార్చి 11.** చీపురుపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవర్ణ లో స్థానిక మండల అభివృద్ధి అధికారి ఐ. సురేష్ వారి ఆధ్వర్యంలో మండలంలో ఉన్న గ్రామంలో బోర్ నీటి ఎద్దడిని తగ్గిచడానికి క్రాస్ ప్రోగ్రామ్ ను ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ,అనంతం జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, వైస్ ఎంపీపీ ప్రతినిధి పతివాడ రాజారావు, మండల విప్ అధికార్ల శ్రీనుబాబు మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి శ్రీనివాస్ తో కలిసి ఎంపీపీ జెండా ఊపి ప్రారంభిచారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ క్రాస్ ప్రోగ్రామ్ వల్ల గ్రామాల్లో బోర్లు బాగు చేయడం బోర్లు నీటి ఎద్దడి తగ్గకుండా ప్రజలకు అందుబాటులో నీటిని అందించడం జరుగుతుందన్నారు సమ్మర్ (వేసవి కాలం)లో బోర్ వెల్స్ మరమ్మతులు మరియు నిర్వహణకు సంబంధించి మొబైల్ వ్యాన్ ద్వారా అక్కడేకే వెళ్లి రేపేర్ చేయు కార్యక్రమం వేసవిలో భూగర్భ జల మట్టం తగ్గడం వల్ల బోర్ వెల్స్‌లో నీరు రాకపోవడం లేదా మోటార్ పాడవ్వడం వంటి సమస్యలు ఎదురవుతాయి. వీటిని పరిష్కరించడానికి ఉపయోగిస్తారు. దీనివల్ల నీటి ఊట పెరిగే అవకాశం ఉంది.

గ్రామంలో ఉన్న బోర్ వెల్ లో నీరు రాకపోవడానికి గల ఖచ్చితమైన సమస్యను గుర్తించి మరమ్మత్తులు చేయటకు బోర్ వెల్ శాశ్వతంగా ఎండిపోకుండా ఉండాలంటే వర్షపు నీటి సంరక్షణ బోర్ దగ్గర గుంతలు నిర్మించడ చాలా ఉత్తమ అని అన్నారు

ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు మాజీ జడ్పీటీసీ మీసాల వరాహల నాయుడు, బెల్లాన వంశీ కృష్ణ, రేవల్ల సత్తిబాబు, ఎంపీటీసీలు గెరిడి రామదాసు, ముళ్ళు పైడిరాజు, కర్ణపు అది తదితరులు పాల్గొన్నారు

## డోలి రహిత గ్రామలే కూటమి ప్రభుత్వ లక్ష్యం.. ప్రభుత్వ విప్ జగదీశ్వరి

నయా గ్రామ డోలీ రహదారి పనులకు శంకుస్థాపన...






**కురుపాం, పెన్ పవర్, మార్చి 11 :** కొమరాడ మండలంలో సిశాడవలస నుంచి నయా గ్రామం వరకు సుమారు రూ.5 కోట్ల నిధులతో మంజూరైన డోలీ రహదారి నిర్మాణ పనులకు బుధవారం నాడు ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు గౌరవ తోయక జగదీశ్వరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి రహదారి పనులను ప్రారంభించారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయిన తర్వాత పరిసర గిరిజన గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడి, రాకపోకలు సులభతరం అవుతాయని ఆమె తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శేఖర్ పాత్రుడు, ఏఎంసి వైస్ చైర్మన్ గౌరీశంకర్, నాయకులు నంగిరెడ్డి మధుసూదన్ రావు, దేవకోటి వెంకట్ నాయుడు, పోట్నూరు వెంకట్ నాయుడు, తమ్మయ్య, రాఘవ, భానుజీ, శ్రీను, అనంత్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేసవి వడగాల్పుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా అధికారులకు దిశానిర్దేశంచేసిన జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి






**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. మార్చి 11 :** రానున్న వేసవి కాలంలో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందన్న హెచ్చరికల నేపథ్యంలో, జిల్లా అధికారులు ముందస్తు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే వడగాల్పుల నివారణ కార్యాచరణ ప్రణాళిక – 2026' అమలుపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. వాటికి అనుగుణంగా ప్రతి అధికారి నిర్లక్ష్యం వహించకుండా పటిష్ట చర్యలు చేపట్టి,ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని హితవు పలికారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వడగాల్పుల నివారణ ముందస్తు చర్యలపై జిల్లా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ వడగాల్పుల నివారణ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అధికారులు నిర్వర్తించాల్సిన బాధ్యతలను గుర్తుచేస్తూ, వాటిని తూ.చ పాటించాలని ఆదేశించారు. జిల్లాలో వడదెబ్బ వలన ఒక్క ప్రాణ నష్టం జరగరాదని, అందుకు తగిన విధంగా పటిష్ట చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, కొన్ని చోట్ల మజ్జిగ పంపిణీ కూడా చేసేలా ఆలోచనలు చేసుకోవాలని సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాలని, వడదెబ్బకు గురైన వారికి తక్షణమే అందించాల్సిన ప్రథమ చికిత్సపై గ్రామ స్థాయిలో శిక్షణ ఇవ్వాలని అన్నారు. ప్రయాణాల్లో ఉన్న వారికి సైతం ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసేలా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. వడగాల్పులు మరియు పిడుగుల బారి నుండి రక్షణ పొందేలా కరపత్రాలు, ఐ.ఇ.సి మెటీరియల్ ద్వారా ప్రజలను చైతన్య పరచాలని, మండలాల వారీగా ఉష్ణోగ్రతల సమాచారాన్ని ఎప్పటికప్పుడు వాట్సాప్, ఎస్ఎంఎస్ ద్వారా క్షేత్రస్థాయి అధికారులకు చేరవేయాలని అన్నారు.

అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దు

మధ్యాహ్నం వేళల్లో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రాకూడదని, తగినంత నీరు మరియు ద్రవ పదార్థాలు తీసుకోవాలని సూచించారు. పశువుల ఆరోగ్యం మరియు పశుగ్రాసం విషయంలో కూడా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్.దిలీప్ చక్రవర్తి, జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## 50శాతం అపరాధ రుసుము సబ్సిడీ తో మార్చి 31 వరకు రిజిస్ట్రేషన్ కు అవకాశం



- ఏపీ రెరా చైర్మన్ ఆర్. ఎస్.శివారెడ్డి



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం. మార్చి 11:** రాష్ట్రం లో 500 చదరపు మీటర్లు లేదా 8 అపార్ట్మెంట్ కంటే ఎక్కువగా కలిగిన ప్రతి హోసింగ్ ప్రోజెక్ట్ ఎ పి రెరా అథారిటీ వద్ద తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏపీ రెరా చైర్మన్ ఆర్. ఎస్.శివారెడ్డి తెలిపారు.


రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకత, బాధ్యత మరియు వినియోగదారుల హక్కుల పరిరక్షణను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (ఎపుఆర్ఈఆర్ఎ) ఆధ్వర్యంలో రెరా చట్టం, 2016 నిబంధనలు, వాటి అమలు విధానం పై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం ఉదయం హోటల్ ఎస్‌విఎన్ లేక్ ప్యాలస్ లో నిర్వహించారు.

అవగాహన సదస్సు కు విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాలకు చెందిన రియల్ ఎస్టేట్ రంగ ప్రమోటర్లు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు, ఇంజినీర్లు, ఆర్కిటెక్టులు, చార్టర్డ్ అకౌంటెంట్లు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది మరియు గృహ కొనుగోలుదారులు హాజరయ్యారు.

వ్యవసాయ రంగం తరువాత అత్యధిక ప్రాధాన్యత కలిగిన ఆర్థిక రంగం నిర్మాణరంగమని ఏపీ రెరా చైర్మన్ ఆర్. ఎస్. శివారెడ్డి తెలిపారు. నిర్మాణదారులకు, కొనుగోలుదారులకు ఇబ్బందులు రాకుండా, కొనుగోలుదారుల సంక్షేమమే అంతిమలక్ష్యంగా రేరా అథారిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అయన తెలిపారు. రేరా చట్టం పై ప్రజలకు, నిర్మాణదారులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా 13 పాత జిల్లాలలో అవగాహన కార్యక్రమంలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పురోగతిలో నిర్మాణరంగం కీలకపాత్ర పోషిస్తుందన్నారు. నిర్మాణరంగం అభివృద్ధికి, కొనుగోలుదారుల రక్షణ, సంక్షేమానికి రెరా చట్టం రూపొందించడం జరిగిందని అన్నారు. 500 చదరపు మీటర్లు విస్తీర్ణం లేదా ఎనిమిది అపార్ట్మెంట్లు పైబడిన ప్రతి ప్రాజెక్టు రేరా అథారిటీ వద్ద తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. రేరా వద్ద రిజిస్ట్రేషన్ పొందని ప్రాజెక్టులపై ప్రాజెక్ట్ వ్యయంలో పది శాతం అపరాధం రుసుము విధించనున్నట్లు తెలిపారు. ఇప్పుడు వరకు రిజిస్ట్రేషన్ చేయించుకోని ప్రాజెక్టులకు మార్చి 31 వరకు యాబది శాతం అపరాధ రుసుము సబ్సిడీతో రిజిస్ట్రేషన్ కు అవకాశం కల్పించడం జరిగిందని, కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. నిర్మాణ రంగంలో వచ్చే సమస్యలు, ఫిర్యాదులు రేరా అథారిటీ ద్వారా మాత్రమే పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. నిర్మాణదారులు తాము చేపడుతున్న ప్రాజెక్టులలో వాస్తవంగా కల్పిస్తున్న సౌకర్యాలను మాత్రమే వినియోగదారులకు తెలియజేయాలని, అగ్రిమెంట్లో పొందుపరచుకోవాలని తెలిపారు. అగ్రిమెంట్లో పొందుపరిచిన విధంగా ప్రాజెక్టు పూర్తి చేయకపోయినా, వసతులు కల్పించకపోయిన పోయినా ఫిర్యాదుల మేరకు రేరా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రెరా చట్టంపై నిర్మాణదారులు, కొనుగోలుదారులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రాజెక్టులు చేపట్టుటకు రిజిస్ట్రేషన్, త్రైమాసిక నివేదికలు సమర్పణ, ప్రాజెక్టు పూర్తయిన పిదప అపార్ట్మెంట్ అసోసియేషన్ ఏర్పాటు చేసి వారికి అప్పగించడం ద్వారా రేరా చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయడం జరుగుతుందన్నారు. అపార్ట్మెంట్ అప్పగించిన ఐదు సంవత్సరాల వరకు ఒప్పందం అమలులో ఉంటుందని తెలిపారు. 10 శాతం మార్టిగేజ్ స్థలం విడిపించుకోవాలన్నా, ప్రాజెక్టుకు బ్యాంకు రుణం పొందాలన్నా రేరా రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని తెలిపారు.

ఈ సందర్భంగా చైర్మన్ తో పాటు రెరా అసిస్టెంట్ డైరెక్టర్ జివిజిఎస్ వరప్రసాద్, సభ్యులు రాజశేఖర్ రెడ్డి, కామేశ్వరరావు, శివారెడ్డి, వెంకటరత్నం, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, జె. కులదీప్ రెరా చట్టం--2016లోని ముఖ్య నిబంధనలు, ప్రాజెక్టుల నమోదు విధానం, సమయపాలన, ఆర్థిక పారదర్శకత, వినియోగదారుల హక్కులు మరియు బాధ్యతలు తదితర అంశాలపై సమగ్రంగా వివరించారు. ప్రతినిధుల సందేహాలకు సమాధానాలు తెలిపారు.

## హై స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రి విరాళం



**గూడెం కొత్త వీధి పెన్ పవర్ మార్చి 11:** శ్రీ సత్య సాయి సేవా సమితి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సీలేరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు విలువైన క్రీడా పరికరాలను అందించబడింది. ఈ క్రీడా పరికరాలను వైస్ సర్పంచ్ వల్లి ప్రసాద్ మరియు సత్య సాయి సమితి ప్రతినిధి శశిభూషణ రావు అందించారు. ప్రిన్సిపాల్ వి. శంకర్రావు మరియు హెడ్మాస్టర్ నాగభూషణం సమితికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు క్రీడా పరికరాలను సద్వినియోగం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దుర్గో, డిసీసీ కార్యదర్శి కారే శ్రీనివాస్, విష్ణు కుమార్, సత్యనారాయణ, స్వర్ణలత మరియు హై స్కూల్ పీటీ పాల్గొన్నారు.

## మాతృ, శిశు మరణాల జిల్లా ఉప కమిటి సమీక్ష



**పెన్ పవర్, విజయనగరం టౌన్, మార్చి 11:** విజయనగరం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారిణి డా.ఎస్. జీవన రాణి అధ్యక్షతన మాతృ మరియు శిశు మరణాల జిల్లా ఉప కమిటి సమీక్షా సమావేశం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో నిర్వహించారు. జనవరి నెల, 2026 మరియు ఫిబ్రవరి నెల 2026 నందు జిల్లాలో సంభవించిన 1 మాతృ మరణం మరియు శిశు మరణాలలో ఎంపిక చేసిన 6 శిశు మరణాలు గూర్చి మాతృ , శిశు మరణాల జిల్లా ఉప కమిటి నందు సమీక్షించడం జరిగింది. మాతృ , శిశు మరణాలు జరుగుటకు గల కారణాలను విశ్లేషించి ,భవిష్యత్తులో మరణాలు సంభవించకుండా ఉండేందుకు క్షేత్ర స్థాయి నుండి ఉన్నత శ్రేణి ఆసుపత్రి కి తరలించే వరకు తీసుకోవలసిన చర్యలు, గర్భస్థ దశలో తీసుకోవలసిన చర్యలు గూర్చి, అనుగమన సేవలు, గర్భిణీ లలో రక్త హీనత నివారణకు గాను ఐరన్ మాత్రలు ఇవ్వడం, ఐరన్ సమృద్ధిగా ఉన్న ఆహార పదార్ధము లను పత్రి భోజనం(వజవతీఎ ఎముశ్రీ) నందు ఉండేటట్లు చూసుకొనే విధంగా మరియు రెఫరల్ చేసేటపుడు ఉన్నత శ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి కి నేరుగా పంపే విధంగా క్షేత్ర సిబ్బంది ద్వారా ప్రజల నందు అవగాహన కల్పించాలని ఆదేశించడం జరిగినది. ఈ సమావేశం లో డా. ఆర్. అచ్యుత కుమారి, మాతృ, శిశు మరణాల జిల్లా ఉప కమిటి నోడల్ అధికారి, డా. ఎన్. పి. పద్మ శ్రీ రాణి, జిల్లా ఆసుపత్రుల సేవలు సమన్వయాదికారిణి తరుపున, డా.సుజాత, అసోసియేట్ ప్రొఫెసర్ గైనకాలజి, టి. విమలా రాణి, పి. డి., ఐ. సి. డి. ఎస్., పి. రవి కుమార్, 108 సేవలు ఒ. ఇ . విజయనగరం ఇతర మాతృ మరియు శిశు మరణాల జిల్లా ఉప కమిటి సభ్యులు, జి.వి.శాంతి, డి.పి.హెచ్.ఎన్.ఓ., వి. చిన్నతల్లి, ఐజుమీా, వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు మరియు వివిధ ౹ాౢజల వైద్యాధికారులు, పారా మెడికల్ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు , ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్రీయ గిరిజన యూనివర్సిటిలో ఎస్ సిహె చ్ ఈ ఈ - 2026 సదస్సు





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం. మార్చి 11:**కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "ఆరోగ్యం, శక్తి మరియు పర్యావరణ పరిరక్షణ కోసం సుస్థిర రసాయన శాస్త్రం (ఎస్ సిహె చ్ ఈ ఈ – 2026)" అనే అంశంపై మూడు రోజుల జాతీయ సదస్సు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా రసాయన శాస్త్ర విభాగాధిపతి ప్రొ. ఎం. శరత్చంద్రబాబు స్వాగత ప్రసంగం చేసి సదస్సు ప్రాముఖ్యతని, లక్ష్యాలను వివరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సి.ఎస్.ఐ.ఆర్, హైదరాబాద్ కిచెందిన ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఎల్. గిరిబాబు మాట్లాడుతూ భవిష్యత్ తరాల సంక్షేమం కోసం స్థిరమైన రసాయన శాస్త్ర పరిశోధనలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ, శక్తి వనరుల సమర్థ వినియోగం, పచ్చశక్తి అభివృద్ధి మరియు ఆరోగ్య రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధికి ఈ రంగంలోని పరిశోధనలు ఎంతో తోడ్పడుతున్నాయని ఆయన తెలిపారు. శాస్త్రవేత్తలు పర్యావరణానికి అనుకూలమైన పరిశోధనలను చేపట్టాలని సూచించారు.

ముఖ్య ప్రసంగం ఐఐటి మద్రాసు కి చెందిన ప్రముఖ శాస్త్రవేత్త ప్రొ. పి. అబ్బరసన్ మాట్లాడుతూ ఆధునిక సమాజ అవసరాలను తీర్చడంలో స్థిరమైన రసాయన శాస్త్రం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఆరోగ్య సంరక్షణ, శక్తి ఉత్పత్తి మరియు పర్యావరణ పరిరక్షణ రంగాల్లో మరింత విస్తృతంగా పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందన్నారు. శాస్త్రవేత్తలు, పరిశోధకులు పరస్పరం సహకారంతో పనిచేస్తే సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు వెలువడతాయని ఆయన పేర్కొన్నారు.


తదుపరి ప్రసంగించిన ఐసర్ బెర్హాంపూర్ కి చెందిన ప్రొ. జి. రామకృష్ణ భట్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలగకుండా రసాయన పరిశ్రమలు మరియు సాంకేతిక పరిజ్ఞానాలను అభివృద్ధి చేయడం ఈ కాలంలో అత్యవసరమని అన్నారు. పర్యావరణానికి అనుకూలమైన సాంకేతికతలను అభివృద్ధి చేయడంలో యువ పరిశోధకులు ముందుకు రావాలని ఆయన సూచించారు.

విశ్వవిద్యాలయ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జితేంద్ర మోహన్ మిశ్రా మాట్లాడుతూ స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో శాస్త్రీయ పరిశోధనలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఇలాంటి జాతీయ సదస్సులు శాస్త్రవేత్తలు, అధ్యాపకులు మరియు పరిశోధకుల మధ్య జ్ఞాన మార్పిడి, పరస్పర చర్చలకు వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొఫెసర్ తంత్రవాహి శ్రీనివాసన్ మాట్లాడుతూ ఇలాంటి జాతీయ సదస్సులు అధ్యాపకులు, పరిశోధకులు మరియు విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరమని అన్నారు. శాస్త్రీయ చర్చల ద్వారా సమకాలీన సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేషించేందుకు ఇవి దోహదపడతాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. కలిదిండి సురేష్ బాబు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కిశోర్ పడాల, అతిథి అధ్యాపకుడు డా. ఎస్. చంద్రశేఖర్, కమిటీ సభ్యులు డా. దివ్య కె., డా. ప్రమా చటర్జీ, డా. లత కల్యశీపూడి, డా. ఇప్పిలి తారకేశ్వరరావు, పరిపాలనాధికారి డా. ఎన్. వి. ఎస్. సూర్యనారాయణతో పాటు వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాలు మరియు పరిశోధనా సంస్థల నుండి శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, పరిశోధకులు మరియు విద్యార్థులు ఈ మూడు రోజుల సదస్సులో పాల్గొన్నారు.




## కూలే ప్రమాదంలో విద్యుత్ స్తంభం... భయాందోళనలో గ్రామస్తులు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 11:** మండలంలో కాకరపాడు గ్రామంలో కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం స్థానికులను భయాందోళనకు గురిచేస్తోంది. రింతాడ పంచాయతి పరిధిలోని సచివాలయం–2 పరిధిలో గల కాకరపాడు గ్రామంలో ఉన్న ఇనుప విద్యుత్ స్తంభం అడుగు భాగం పూర్తిగా శిథిలమై ప్రమాదకర స్థితిలో ఉంది. గాలి వీస్తే కూలిపోయేలా ధ్వంసమై వంగి ఉండటంతో స్తంభం సమీపంలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ విద్యుత్ స్తంభం కూలిపోతే సమీప గృహాలకు నష్టం కలిగే అవకాశముందని గ్రామస్థులు చెబుతున్నారు. పిల్లలు, పెద్దలు ఆ మార్గంలో వెళ్లడానికి కూడా భయపడుతున్నారు.అందువల్ల విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి శిథిలమైన విద్యుత్ స్తంభాన్ని తొలగించి, దాని స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. సమస్యను నిర్లక్ష్యం చేయకుండా త్వరగా పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అన్ని సంక్షేమ హాస్టళ్లకు నిరంతరాయంగా ఎల్పీజీ సిలిండర్ల సరఫరా జరగాలి

-జె.సి. సి.యశ్వంత్ కుమార్ రెడ్డి



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. మార్చి 11 :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, నివాస పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాలకు ఎల్.పి.జి సిలిండర్ల సరఫరాలో ఎటువంటి జాప్యం జరగకుండా చూడాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ఆదేశించారు. బుధవారం తన కార్యాలయంలో జిల్లా సరఫరా అధికారి, బి.సి., ఎస్.సి., ఎస్.టి. సంక్షేమ శాఖల ఉప సంచాలకులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు భోజన సౌకర్యం కల్పించడంలో గ్యాస్ కొరత రాకూడదని, క్షేత్రస్థాయిలో సరఫరా స్థితిగతులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. జిల్లా లోని పాఠశాలలు, అంగన్‌వాడీలు, సంక్షేమ సంస్థలు మరియు హాస్టళ్లకు గ్యాస్ సిలిండర్లను నిర్ణీత సమయంలో సరఫరా చేయడానికి తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రతిరోజు అవసరమయ్యే సిలిండర్ల సంఖ్య మరియు ప్రస్తుత సరఫరా స్థితిగతుల వివరాలను ప్రభుత్వం నిర్దేశించిన ప్రొఫార్మా ప్రకారం ఏరోజుకారోజు కార్యాలయానికి నివేదించాలని అన్నారు. గ్యాస్ సరఫరాను పర్యవేక్షించడానికి మరియు ఏవైనా సమస్యలు ఎదురైతే తక్షణమే పరిష్కరించడానికి సివిల్ సప్లైస్ శాఖ నుండి ఒక నోడల్ అధికారిని నియమించడం జరిగిందని వివరించారు. సంక్షేమ హాస్టళ్ల వార్డెన్లు మరియు విద్యా సంస్థల నిర్వాహకులు ఎప్పటికప్పుడు నోడల్ అధికారితో సమన్వయం చేసుకొని, గ్యాస్ లోటు లేకుండా చూసుకోవాలని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా సరఫరా అధికారి, వివిధ శాఖల ఉప సంచాలకులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన యువకుడికి జైలు శిక్ష



**విజయనగరం , పెన్ పవర్, మార్చి 11:**పెళ్లి చేసుకుంటానని నమ్మించి మహిళను మోసం చేసిన కేసులో నిందితుడికి విజయనగరం మహిళా కోర్టు ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధించింది.

విజయనగరం పట్టణానికి చెందిన బండి సుచిత్ (22) అనే యువకుడు బూర్లిపేటకు చెందిన ఒక మహిళతో పరిచయం పెంచుకుని, ఆమెను పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి అనేకసార్లు శారీరకంగా దుర్వినియోగం చేసి మోసం చేసినట్లు మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఆర్. గోవిందరావు తెలిపారు.

బాధితురాలి ఫిర్యాదు మేరకు మహిళా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేసినట్లు చెప్పారు. విచారణలో నిందితుడిపై ఆరోపణలు నిరూపితమవడంతో విజయనగరం మహిళా కోర్టు కమ్ 5వ ఎడిజె న్యాయమూర్తి ఎన్. పద్మావతి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు తెలిపారు.

ఈ కేసులో ప్రభుత్వ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై. రేవతి వాదనలు వినిపించగా, పోలీసు అధికారులు సాక్షులను సమయానికి కోర్టులో హాజరుపరిచారు. కేసును సమర్థంగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్షపడేలా కృషి చేసిన పోలీసు, ప్రాసిక్యూషన్ అధికారులను డీఎస్పీ అభినందించారు.

## కొత్తబంధ గ్రామంలో లో వోల్టేజీ సమస్య పరిష్కరించాలి-జనసేన నాయకులు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 11:**గూడెం కొత్తవీధి మండలం రింతాడ పంచాయతీ సచివాలయం–2 పరిధిలోని కొత్తబంధ గ్రామంలో నెలకొన్న లో వోల్టేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. గ్రామంలో గత కొంతకాలంగా విద్యుత్ లో వోల్టేజీ సమస్య తీవ్రంగా ఉండడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ఈ సమస్య కారణంగా గృహోపకరణాలు సరిగా పనిచేయకపోవడం, విద్యార్థులు చదువుకోవడంలో అంతరాయం కలగడం వంటి సమస్యలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో విద్యుత్ సరఫరాను మెరుగుపరచాలని వారు కోరారు. ఈ సందర్భంగా రింతాడ జనసేన నాయకులు మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను ప్రభుత్వం, అధికారులు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ప్రధాన కార్యదర్శి గబులంగి గణేష్, కోశాధికారి సాగిన బ్రహ్మాజీ పడాల్ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన యువకుడికి జైలు శిక్ష



**విజయనగరం , పెన్ పవర్, మార్చి 11:**
పెళ్లి చేసుకుంటానని నమ్మించి మహిళను మోసం చేసిన కేసులో నిందితుడికి విజయనగరం మహిళా కోర్టు ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధించింది.

విజయనగరం పట్టణానికి చెందిన బండి సుచిత్ (22) అనే యువకుడు బూర్లిపేటకు చెందిన ఒక మహిళతో పరిచయం పెంచుకుని, ఆమెను పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి అనేకసార్లు శారీరకంగా దుర్వినియోగం చేసి మోసం చేసినట్లు మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఆర్. గోవిందరావు తెలిపారు.

బాధితురాలి ఫిర్యాదు మేరకు మహిళా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేసినట్లు చెప్పారు. విచారణలో నిందితుడిపై ఆరోపణలు నిరూపితమవడంతో విజయనగరం మహిళా కోర్టు కమ్ 5వ ఎడిజె న్యాయమూర్తి ఎన్. పద్మావతి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు తెలిపారు.

ఈ కేసులో ప్రభుత్వ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై. రేవతి వాదనలు వినిపించగా, పోలీసు అధికారులు సాక్షులను సమయానికి కోర్టులో హాజరుపరిచారు. కేసును సమర్థంగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్షపడేలా కృషి చేసిన పోలీసు, ప్రాసిక్యూషన్ అధికారులను డీఎస్పీ అభినందించారు.

## తూర్పు నియోజకవర్గంలో సానిటేషన్ వర్కర్లకు కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ



**విశాఖ తూర్పు, మార్చి 11 (పెన్ పవర్):**
విశాఖపట్నం తూర్పు నియోజకవర్గంలోని 17, 18 వార్డుల్లో స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సానిటేషన్ వర్కర్లకు కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జివిఎంసి అధికారులు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్టేట్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ మరియు 35వ వార్డు అధ్యక్షుడు బుచ్చ రాము రెడ్డి హాజరయ్యారు. అలాగే స్టేట్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్, ఉత్తరాంధ్ర మహిళల కోఆర్డినేటర్ ఎం. నాగలక్ష్మి పాల్గొన్నారు.

సానిటేషన్ వర్కర్లు పని సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలు, భద్రతా విధానాల గురించి వారికి వివరంగా అవగాహన కల్పించారు. పరిశుభ్రత కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు కూడా అందించారు.

ఈ కార్యక్రమంలో స్టేట్ నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ డొకర సి.ఎం. రమణ, నెల్లి కనకరాజు, ఎస్. విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 27వ వార్డులో కళ్యాణ మండపం, కమ్యూనిటీ హాల్లకు శంకుస్థాపన

కార్పొరేటర్ బుజ్జి జన్మదిన వేడుకలు






**విశాఖ దక్షిణ మార్చి 11 (పెన్ పవర్):**విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలోని 27వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. దొండపర్తి వద్ద రూ. 1.28 కోట్ల వ్యయంతో కళ్యాణ మండపం, ఐఎస్‌బి నగర్ వద్ద రూ. 34 లక్షలతో కమ్యూనిటీ హాల్, మధురానగర్ వద్ద రూ. 32 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్థానిక కార్పొరేటర్ గొలగాని వీరారావు (బుజ్జి) మరియు కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 27వ వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. వార్డు పర్యటనలో ప్రజలు తెలియజేసిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, ఇంకా మిగిలి ఉన్న పనులు ఉంటే వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. నెహ్రూ బజార్ ఆధునీకరణతో పాటు పెండింగ్‌లో ఉన్న ఇతర పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని మరోసారి స్పష్టం చేశారు.

కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, ఈ వెంకటేశ్వరరావు, ఏఈ నిహారిక, సిబ్బంది, మాజీ కార్పొరేటర్ రాజు, బీజేపీ సీనియర్ నాయకుడు ప్రకాశ్ రెడ్డి, వార్డు టీడీపీ అధ్యక్షుడు సత్యనారాయణ, సీనియర్ నాయకులు శివ, పెద్ద రాజు, సతీష్, లలిత, గోవింద తదితరులు పాల్గొన్నారు.

అనంతరం 27వ వార్డు కార్పొరేటర్ గొలగాని బుజ్జి జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు బొకే అందజేసి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా స్వామివారి తిరువీధి ఉత్సవ వేడుకలు ప్రారంభం





**గాజువాక :పెన్ పవర్ ,మార్చి 11 :** జీవీఎంసీ 65వ వార్డు పరిధి వాంబే కాలనీ ప్రాంతంలో ఉన్న గరుడాద్రి కొండపై కొలువుదీరిన శ్రీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం మేళ తాళాలతో కోలాటంలతో శాస్త్రాంగా స్వామివారి తిరువీధి ఉత్సవం ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డి రమణ, ధర్మకర్త మంత్రి మంజుల పర్యవేక్షణలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. తిరువీధు ఉత్సవ కార్యక్రమం స్వామివారి ఆలయం నుండి ప్రారంభమై బానోజీ తోటలో ఉన్న దుర్గాదేవి ఆలయం మీదగా ఆలయ పరిసర ప్రాంతాలలో అన్ని విధులలో స్వామివారి ఊరేగింపు వైభవంగా నిర్వహించారు . అధిక సంఖ్యలో భక్తుల పాల్గొని స్వామివారికి మంగళహారతులు పట్టి తమ భక్తి చాటుకున్నారు . స్వామి వారి కీర్తనలు, భజనలతో స్వామివారి తిరు వీధి ఉత్సవంలో సిద్దేశ్వరశీ, ముసలి నాయుడుపాలెం, వాంబే కాలనీ, బానోజీ తోట వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కోలాటం టీంలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# సనత్ నగర్ ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు

మంచి నీటి పంపిణీకి పైప్ లైన్ ప్రారంభించిన ఎం ఎల్ ఎ :పల్లా



**గాజువాక :పెన్ పవర్ ,మార్చి 11 :**జీవీఎంసీ 73 వ వార్డు సనత్ నగర్ లో సుమారు 19.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న తాగునీటి పైప్ లైన్ నిర్మాణానికి ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ,స్థానిక కార్పొరేటర్ భూపతిరాజు సుజాతతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న పైపులైన్లు ఎక్కడికి అక్కడ దెబ్బ తినడంతో వాటి స్థానంలో కొత్తగా పైప్ లైన్ నిర్మాణం చేపట్టాలనే ఉద్దేశంతో నిధులు కేటాయించినట్లు తెలిపారు. వేసవిలో ఎక్కడా తాగునీటి సమస్య అన్నది లేకుండా ముందస్తుగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజల అవసరమైన తాగునీరు,విద్యుత్ దీపాలు,రోడ్లు, కాలువలు,కల్వర్టుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి సంక్షేమంలో ప్రజాభాగస్వామ్యం ఉన్నప్పుడే అది మంచి ఫలితాన్ని ఇస్తుందని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్,వార్డు అధ్యక్షుడు సింగూరు అనంత్, వార్డు ఇంచార్జ్ బలగా బాలునాయుడు,రౌతు గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల లోమెర్న్ స్టాక్‌పై ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్--కమ్--స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం





**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,మార్చి 11 :** విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆటోనమస్, దువ్వాడ ఆధ్వర్యంలో ప్రపంచ బ్యాంక్ సహకారంతో నిర్వహించిన రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్‌ఎంఈ పెర్ఫార్మెన్స్ ఆర్.ఏ.ఎం.పీ. కార్యక్రమం కింద ఎం.ఈ.ఆర్.ఎన్. స్టాక్‌పై ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్--కమ్--స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం విజయవంతంగా నిర్వహించారు . కార్యక్రమాన్ని విజ్ఞాన్ దువ్వాడలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ద్వారా నిర్వహించారు.

ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏపీ ఎంఎస్‌ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఈ ప్రాజెక్టుకు నోడల్ ఏజెన్సీగా వ్యవహరించింది. అలాగే శిక్షణ అమలును జె.ఎన్.టి.యు.-జి.వి., విజయనగరం చేపట్టింది. యువతకు పరిశ్రమలకు అనుగుణమైన సాంకేతిక నైపుణ్యాలను అందించి, స్వయం ఉపాధి అవకాశాలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించారు.

ఈ శిక్షణ కార్యక్రమం ఫిబ్రవరి 16 నుండి మార్చి 11 తేదీ వరకు నిర్వహించారు . స్టాక్ --- మాంగో డీబీ, ఎక్స్‌ప్రెస్.జెఎస్, రియాక్ట్.జెఎస్, నోడ్.జెఎస్ వంటి ఆధునిక వెబ్ డెవలప్‌మెంట్ సాంకేతికతలపై సూత్రప్రాయంగా మరియు ప్రాయోగికంగా శిక్షణ అందించారు. దీని ద్వారా పూర్తి స్థాయి వెబ్ అప్లికేషన్లు రూపొందించే నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడంతో పాటు డిజిటల్ రంగంలో స్వయం ఉపాధి అవకాశాలను అన్వేషించే మార్గాలను పరిచయం చేశారు.

ఈ శిక్షణా కార్యక్రమానికి మొత్తం వ్యవధి పాటు రిసోర్స్ పర్సన్‌గా ఎం.ఆర్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు మెధా ఎక్స్‌ఎల్ వ్యవస్థాపకులు శ్రీ రాంప్రసాద్ సుతి సేవలందించారు. ఏఐ మరియు ఆటోమేషన్‌లో నైపుణ్యం కలిగిన ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్ నిపుణుడిగా, విశాఖపట్నం ప్రాంతానికి చెందిన ప్రముఖ ట్రైనింగ్ నిపుణుడిగా ప్రసిద్ధి వ్యక్తి అని , శిక్షణలో భాగంగా విద్యార్థులకు ప్రత్యక్ష ప్రాజెక్టుల ఆధారంగా సమగ్ర హ్యాండ్స్-ఆన్ ట్రైనింగ్ అందించారని .

శిక్షణలో భాగంగా నిపుణులు ఆధునిక వెబ్ టెక్నాలజీలు, స్టార్టప్ అవకాశాలు, టెక్నాలజీ ఆధారిత వ్యాపారాలను స్థిరంగా అభివృద్ధి చేసుకునే విధానాలపై వివిధ అంశాలను వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో ఆవిష్కరణాత్మక ఆలోచనలు, డిజిటల్ నైపుణ్యాలు మరియు వ్యాపార దృక్పథాన్ని పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించారని కళాశాల యాజమాన్యం ప్రకటనలో తెలిపారు .

నోడల్ ఏజెన్సీగా ఏపీ ఎంఎస్‌ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, మంగళగిరి వ్యవహరించగా, జె.ఎన్.టి.యు.-జి.వి., విజయనగరం అమలు సంస్థగా వ్యవహరించింది. సీఎస్‌ఈ విభాగాధిపతి డా. మోహన్ మహంతి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ శిక్షణా కార్యక్రమం సజావుగా సాగేందుకు పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమానికి సీఎస్‌ఈ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రీమతి ఎ. ప్రియాంకా దేవి మరియు శ్రీమతి జె. ప్రియాంకా సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. జె. సుధాకర్, రెక్టర్ డా. వి. మధుసూదనరావు, సీఎస్‌ఈ విభాగాధిపతి దినేష్ రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సమన్వయకర్తలు మరియు పాల్గొన్న వారిని అభినందించారు.

# రామ్ మల్లిక్ నాయుడు చేతుల మీదుగా చెక్కులు పంపిణీ.



**చీపురుపల్లి పెన్ పవర్ ఫిబ్రవరిమార్చి 11 .** రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చీపురుపల్లి మండలం రావివలస గ్రామ పంచాయతీలో పర్యటించిన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో రేగడి హారిక, రేగడి అఖిల అనే ఇద్దరు అక్క చెల్లెలు తమ తల్లిదండ్రులు ఇద్దరూ మరణించారని, తమకు ఆర్థిక సహాయం చేయాలని ముఖ్యమంత్రిని కలిసి తమ పరిస్థితిని వివరించారు.

ఆ వినతికి స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం వారి ఇద్దరికీ కలిపి ?6 లక్షల విలువైన చెక్కులను మంజూరు చేసింది. చెక్కులను చీపురుపల్లి శాసనసభ్యులు శ్రీ కిమిడి కళా వెంకటరావు గారికి అందజేశారు. వారి ఆదేశాల మేరకు యువనేత, టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీ కిమిడి రామ్ మాలిక్ నాయుడు గారు బాధితుల స్వగృహానికి వెళ్లి ఈ రోజు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రెవిన్యూ అవగాహన సదస్సు





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మార్చి 11:** మండలంలోని గుమ్మిరేవులు, దారకొండ, దుప్పిలవాడ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తహసీల్దార్ హెచ్ అన్నాజీ రావు తెలిపారు. రెవెన్యూ సదస్సులు,పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కార స్థితిపై గ్రామస్తులకు వివరించారు. డిప్యూటీ తహసీల్దార్ దుమంతి సత్యనారాయణ, మండల సర్వేయర్ శ్రీనివాస్,ఆర్ఐ బాలమజ్జి,వీఆర్ఓలు, గ్రామ సర్వేయర్లతో కూడిన బృందాలు ఈ కార్యక్రమాలు నిర్వహించాయి. ప్రభుత్వ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

# ఈ నెల14న అల్లూరి జిల్లాలో పవన్ కళ్యాణ్ పర్యటన







**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మార్చి 11:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పాడేరు పర్యటన ఈ నెల 14న ఖరారు అయింది. ఈ నేపథ్యంలో పాడేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల జనసేన నాయకులతో అత్యవసర సమావేశం పాడేరు జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశాన్ని రాష్ట్ర జానపద కళలు సృజనాత్మక అకాడమీ చైర్మన్, పాడేరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య నిర్వహించారు. సమావేశంలో పర్యటనను విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. పాడేరు అసెంబ్లీ,అరకు పార్లమెంట్ పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పాడేరు జిల్లా ఉపాధ్యక్షురాలు కిట్లంగి పద్మ, మండల అధ్యక్షులు నందోలి మురళి కృష్ణ, బొంకులు దివ్యలత, మసాడి భీమన్న, కొయ్యం బాలరాజు, జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్, సీనియర్ నాయకులు వంపూరు రమేష్, తల్లే త్రిమూర్తులు, కుంచె దేవేంద్ర ప్రసాద్, రేగం అప్పలకొండబాబు, కొయ్యం ఇమ్మానుయేల్, గుండ్ల రఘువంశీ, పాంగి శ్రీను, జయరాజు, మఠం శ్రీనివాస్ రావు, గోపినాయక్ ప్రశాంత్, పాంగి కామరాజు, కొర్ర కామరాజు, మాతే వర్మ, సాగిన బద్రీనాథ్, సాగిన వెంకట్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ వంపూరు గంగులయ్య పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

# ఊబపాలం... ఊట నీరే ఆధారం!

**గూడెంకొత్తవీధి,పెన్ పవర్, మార్చి11:**అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారుమూరు గిరిజన గ్రామాల్లో ఇప్పటికీ మంచినీటికి ఇబ్బందులు తప్పడం లేదు. గిరిజన గ్రామాల్లో ప్రాథమిక ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పాలకులు అధికారులు ప్రకటనలు చేస్తున్నా గుక్కెడు మంచినీటికి అధిక శాతం గ్రామాల గిరిజనులు అష్ట కష్టాలు పడాల్సిన పరిస్థితి. అల్లూరి జిల్లా జీకేవీధి మండలం రింతాడ పంచాయతీ ఊబపాలం గ్రామంలో మంచినీళు దొరక్క పొలాల గట్ల వద్ద ఊరే ఊట నీరే ఆధారంగా జీవిస్తున్నారు. వర్షం వస్తే ఆ ఊట నీరు బురదగా మారుతున్నాయని స్థానిక మహిళలు తెలిపారు. నీరు కలుషితమై రోగాల బారిన పడుతున్నామని పేర్కొన్నారు. మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు.



# బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ నడిగట్ల రాజు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 11:** మండలంలో దారకొండ పంచాయితీ పరిధిలో రాష్ట్ర రహదారి నుండి దారాపురం మరియు దారాపురం నుండి పట్టమరీ గ్రామం (2.50 కిలోమీటర్లు) వరకు రోడ్డు పనులను ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ నడిగట్ల రాజు కొబ్బరికాయ కట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక ఎంపిటీసీ మాడి రామన్న, కూటమి నాయకులు పోతురాజు గోవిందు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. రోడ్డు అభివృద్ధి పనులు గ్రామాభివృద్ధికి ముఖ్యమైన కార్యక్రమంగా భావిస్తున్నారు.

# నర్సీపట్నంలో ఉచిత హెచ్‌పీవీ టీకా కార్యక్రమం ప్రారంభం



**నర్సీపట్నం, పెన్ పవర్ (మార్చి 11) :** గర్భాశయ ముఖ క్యాన్సర్ నుంచి ఆడపిల్లలను రక్షించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు లాంఛనంగా ప్రారంభించారు. 14 ఏళ్లు పూర్తి చేసుకుని 15 ఏళ్ల లోపు ఉన్న బాలికలకు ఆయన స్వయంగా దగ్గరుండి, ధైర్యం చెబుతూ వ్యాక్సిన్ వేయించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రద్దీని తగ్గించేందుకు తన ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన మూడు అదనపు ఓపీ కౌంటర్లను కూడా ఆయన ప్రారంభించారు.

?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసినా, ఆడపిల్లల భవిష్యత్తును కాపాడే ఇటువంటి ఆరోగ్యకరమైన కార్యక్రమాన్ని ప్రారంభించడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో సుమారు పదివేల రూపాయల వరకు ఖర్చయ్యే ఈ ఖరీదైన టీకాను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని, అర్హులైన బాలికలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యసభ సభ్యురాలు సుధామూర్తి విజ్ఞప్తి మేరకే కేంద్ర ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందని గుర్తు చేస్తూ ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ?టీకా పంపిణీ విషయంలో వైద్య సిబ్బందికి పలు సూచనలు చేస్తూ వ్యాక్సిన్ వేసే ముందు బాలికల వయసును ఆధార్ కార్డు ద్వారా నిర్ధారించు కోవాలని, వారు అల్పాహారం తీసుకున్నారో లేదో అడిగి తెలుసుకోవాలని సూచించారు. టీకా వేసిన తర్వాత బాలికలను కనీసం అరగంట పాటు పర్యవేక్షణలో ఉంచాలని ఆదేశించారు. ఈ వ్యాక్సిన్‌ను ప్రత్యేక కూలింగ్ వ్యాన్ల ద్వారా నేరుగా పాఠశాలలకే తీసుకెళ్లి విద్యార్థినులకు వేయాలని అధికారులను ఆదేశించారు. టీకా వల్ల ఒకవేళ చిన్నపాటి దుష్ప్రభావాలు కనిపిస్తే, వాటిని రాజకీయం చేస్తూ ప్రభుత్వ వైఫల్యంగా ప్రచారం చేయవద్దని మీడియాకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ సతీమణి పద్మావతి, కోడలు డాక్టర్ సువర్ణ, ఆర్డీవో వివి రమణ, ఎమ్మార్వో రామారావు, డీఎంహెచ్ఓ డాక్టర్ ఎం.హైమావతి, డీఐఓ చంద్రశేఖర్ దేవ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుధా శారద, పర్యవేక్షణ కమిటీ సభ్యులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు మానవత్వం

- గుండె నొప్పితో అస్వస్థతకు గురైన యువ నాయకునికి వెంటనే వైద్యం





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 11:** గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయతీ అడగారపల్లి లో జరిగిన వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే మత్స్యరస విశ్వేశ్వర రాజు తో పాటు పాల్గొంటున్న వైఎస్ఆర్సీపీ యువ నాయకుడు ఎస్. రామూర్తి గుండె నొప్పితో హఠాత్తుగా అస్వస్థతకు గురయ్యారు. విషయం తెలిసిన పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు వెంటనే తన సొంత వాహనంలో ఆయనను చింతపల్లి ఏరియా హాస్పిటల్‌కు తరలించి, దగ్గరగా వైద్యం చేయించారు. వెంటనే వైద్యులు చికిత్స అందించి ఎటువంటి హాని లేదని తెలిపారు. ఎమ్మెల్యే రామూర్తి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, కొన్ని రోజులు విశ్రాంతి తీసుకుని మళ్లీ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనమని ధైర్యం అందించారు. తదుపరి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే హాస్పిటల్‌లోని రోగులను, గర్భిణీ స్త్రీలను సందర్శించి ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కలిగించారు. హాస్పిటల్ సిబ్బందికి ప్రతి వార్డు శుభ్రంగా ఉంచడం, ప్రతి రోజు బెడ్షీట్స్ మార్చడం, వైద్య పర్యవేక్షణ ఉండేలా చూడమని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బుసారి కృష్ణారావు, జీకే వీధి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుందేరి రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, మండల కార్యదర్శి వంతల చంటిబాబు, నాయకులు బోయిన వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# భోగాపురం ఎయిర్‌పోర్టుకు అనుసంధాన



- రహదారులు మే నెలాఖరుకల్లా పూర్తి
- వీఎమ్ఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 11 :**భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానంగా నిర్మిస్తున్న బృహత్ ప్రణాళిక ప్రాధాన్యత రహదారులను మే నెలాఖరుకల్లా పూర్తి చేయాలని అధికారులకు వీఎమ్ఆర్డిఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ సూచించారు. ఈ మేరకు వీఎమ్ఆర్డిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్. తేజ్ భరత్, ఐఏఎస్‌తో కలిసి నిర్వహిం చిన సాంకేతిక విభాగపు సమీక్ష సమావేశంలో జోన్ల వారీగా జరుగుతున్న పనుల ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం కార్యకలాపాలు ప్రారంభమయ్యే నాటికి నగరం నుంచి ఎయిర్‌పోర్టుకు సులభంగా చేరుకునే విధంగా రహదారుల విస్తరణ పనులను వేగ వంతం చేస్తున్నామని తెలిపారు. నగరం నుంచి ఎలాంటి అవరోధాలు లేకుండా ప్రయాణికులు సమయానికి ఎయిర్‌పోర్టుకు చేరుకునేలా రహ దారుల నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం పనులు శరవేగంగా కొనసాగుతున్నా యని, ఈ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని చెప్పారు.

అదేవిధంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు వీఎమ్ ఆర్డిఏ పరిధిలోని అన్ని శాసనసభ నియోజకవ ర్గాల్లో రహదారులు, పార్కుల నిర్మాణానికి కూ డా అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ, సంస్థ చేపట్టిన ఏడు ప్రాధాన్యత రహదారుల విస్తరణ పనులు ప్రస్తుతం సుమా రు 60 శాతం వరకు పూర్తయ్యాయని వెల్లడిం చారు. నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా, అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో నిర్దిష్ట కాలపరిమితిలోపు పనులను పూర్తిచే యాలని ఇంజనీర్లను ఆదేశించారు. అలాగే ప్రారంభించాల్సిన కొత్త పనులకు శంకుస్థాపన లు, పూర్తయిన పనులకు ప్రారంభోత్సవాల కోసం తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో జాయింట్ కమిషనర్ రమేష్, కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, మధుసూదనరావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కేజీహెచ్‌లో మినిస్టీరియల్ సిబ్బందితో సమీక్ష సమావేశం





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 11 :**నగరంలోని కేజీహెచ్‌లో మినిస్టీరియల్ సిబ్బం దితో ఆసుపత్రి అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. వై. వాణి, అడ్మినిస్ట్రేటర్ ఆర్.వి. రమణ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో సిబ్బం ది పనితీరుపై చర్చించారు. ఈ సందర్భంగా మిని స్టీరియల్ సిబ్బంది సీట్ల పునర్వ్యవస్థీకరణ గురించి వివరించారు. అన్ని సిబ్బందికి పనులు సమానంగా ఉండేలా ఈ పునర్వ్యవస్థీకరణ చేపట్టినట్లు తెలిపారు. సిబ్బంది తమ విధులు నిర్వహించే సమయంలో ఎదురయ్యే సమస్యల ను అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటికి తగిన పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చా రు. అలాగే ఉద్యోగులు పనిచేసే విభాగాల్లో అవ సరమైన సదుపాయాలను కల్పించేందుకు చర్య లు తీసుకుంటామని తెలిపారు.

కేజీహెచ్‌లో 100 శాతం సేవలు అమలవుతు న్నాయి అని పేర్కొంటూ, ఇందుకు సిబ్బంది అందరూ సహకరిస్తున్నారని సూపరింటెండెంట్ డా. వై. వాణి, అడ్మినిస్ట్రేటర్ ఆర్.వి. రమణ అభినందించారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ ఈ హెచ్ ఆర్ నిర్వహణలో కూడా సి బ్బంది సమర్థంగా పనిచేస్తున్నారని ప్రశంసించా రు. కేజీహెచ్ అభివృద్ధికి సిబ్బంది అందరూ త మ వంతు కృషి చేయాలని అధికారులు కోరా రు. ఈ సమావేశంలో కేజీహెచ్ మినిస్టీరి యల్ సిబ్బందితో పాటు అసిస్టెంట్ డైరెక్టర్లు ఆర్.య స్. సమత, షేక్ బాసిత్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో "ఆపరేషన్ వజ్రప్రహార్"



**నర్సీపట్నం, పెన్ పవర్ (మార్చి 11) :**మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా ఆపరేషన్ వజ్రప్రహార్ కార్యక్రమం కింద నర్సీపట్నం సబ్‌డివిజన్ పరిధిలోని నీలంపేట గ్రామం, అయ్యన్న కాలనీలో బుధవారం వేకవజాము నుంచి పోలీసులు మెగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. డీఎస్పీ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 84 మంది పోలీసు సిబ్బంది పాల్గొని 200 ఇళ్లు, 250 మందిని, 100 వాహనాలను తనిఖీ చేశారు. రికార్డులు లేని 35 బైక్‌లు, ఒక కారును స్వాధీనం చేసుకోగా, పాత గంజాయి కేసు నిందితుడు గొలుగొండ మండలం కొత్తమల్లంపేట గ్రామానికి చెందిన గొర్ల కుమార్ అరెస్ట్ అయ్యాడు. ప్రజలకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించి, సమాచారం ఉంటే 1972 లేదా 100కు తెలియజేయాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ లు గఫూర్, రేవతమ్మ, ఎస్సై లు రమేష్, ఉమామహేశ్వరరావు, రాజారావు, రామారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# డ్వాక్రా ఉత్పత్తులకు "స్వయం" బ్రాండ్

- అమూల్ తరహాలో మార్కెటింగ్‌కు సీఎం చంద్రబాబు సూచన



**విశాఖ, పెన్ పవర్, మార్చి 11 :**అమరావతిలో భోజన విరామం అనంతరం కొనసాగుతున్న ఆరో విడత జిల్లా కలెక్టర్ల సమా వేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు ప్రొడక్ట్ పర్ఫెక్షన్ అంశంపై కీలక దిశా నిర్దేశం చేశారు. డ్వాక్రా మరియు మెప్మా పరి ధిలోని స్వయం సహాయ సంఘాల మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులను మరింత విస్తృ తంగా మార్కెట్ చేయడానికి చర్యలు తీసుకో వాలని అధికారులకు ఆదేశించారు. ఈ సంద ర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, స్వయం సహాయ సంఘాల మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులను "స్వయం" అనే బ్రాండ్ పేరుతో ఇప్పటికే బ్రాండింగ్ చేసినట్లు తెలిపారు. ఇందు కోసం ప్రత్యేక లోగోను కూడా రూపొందించినట్టు వెల్లడించారు. మల్టీ బిలియన్ డాలర్ల కంపెనీల ఉత్పత్తులకు లభించే స్థాయి బ్రాండింగ్‌ను డ్వాక్రా ఉత్పత్తులకు కూడా తీసుకురావాలన్న ల క్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.

అమూల్ తరహాలో సహకార విధానంలో ఈ ఉత్పత్తుల మార్కెటింగ్ జరగాలని సీఎం సూచిం చారు. అమూల్ పాడి రైతుల భాగస్వామ్యంతో నడుస్తున్నట్లే, "స్వయం" బ్రాండ్ కూడా డ్వాక్రా మహిళల భాగస్వామ్యంతో ముందుకు సాగాల ని పేర్కొన్నారు. బిలియన్ డాలర్ల కంపెనీలకు ఉన్నంత నమ్మకం డ్వాక్రా మహిళలపైనా ఉంద ని, వారు తీసుకునే రుణాలను సమయానికి తిరిగి చెల్లించే విశ్వసనీయత కలిగి ఉన్నారని చెప్పారు.

ఈ కారణంగా డ్వాక్రా మహిళలకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు కూడా ముందుకు వస్తున్నాయని, వారి ఉత్పత్తులకు బలమైన బ్రాండ్ ఏర్పాటైతే అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని సీఎం అభిప్రాయపడ్డారు. బ్రాండ్ లేకపోతే ఉత్పత్తి విలువ సగానికి తగ్గిపోతుం దని పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకుని డ్వాక్రా ఉత్పత్తుల నాణ్యతా ప్రమాణాలను పెంచాలని సీఎం సూచించారు. ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ వంటి ప్రమాణాలు కూ డా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించారు. రాష్ట్రంలో 28 జిల్లాలకు 28 ప్రత్యేక బ్రాండ్లను అభివృద్ధి చేసి పోటీ వాతావ రణం కల్పించాలని చెప్పారు. "స్వయం" బ్రాండ్ స్థిరపడాలంటే నాణ్యతా ప్రమాణాలే ప్రధానమ ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# విజయనగరంలో ఉగాది సంబరాలకు రంగం సిద్ధం



ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన సిరమ్మ

**బిమిలి, పెన్ పవర్, మార్చి 11 :**నగరంలో మార్చి 14న నిర్వహించనున్న ఉగాది సంబరాలకు ఏర్పాట్లు జోరుగా కొనసాగు తున్నాయి. ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్ర మానికి సంబంధించిన పోస్టర్లు, ఆహ్వాన పత్రిక లను ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు మరియు భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ బుధవారం ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ విజయనగరం సంస్కృతి, సంప్రదాయా లకు నిలయంగా పేరుగాంచిన నగరమని అన్నా రు. కళలు, సాహిత్యానికి పుట్టినిల్లు అయిన ఈ చారిత్రక నగరంలో ఉగాది సంబరాలు నిర్వహించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. సమా జంలోని వివిధ రంగాల్లో విశేష సేవలు అందించి న ప్రతిభావంతులకు ఈ వేదికపై 'ఉగాది పురస్కారాలు' అందజేయనున్నట్లు తెలిపారు.

ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకుడు గురుప్రసాద్ మాట్లాడుతూ, ఈ నెల 14వ తేదీ ఉదయం 9 గంటలకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉగాది సాంస్కృ తిక ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సుమారు వంద మంది చిన్నారులు నృత్య ప్రదర్శనలు చేయను న్నారని, అదనంగా పలు సాంస్కృతిక కార్యక్ర మాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. నగర ప్రజలు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని కోరారు.

ఈ కార్యక్రమంలో డిమ్స్ కంప్యూటర్స్ రాజు, ఎన్‌వీఎన్ బ్లడ్ బ్యాంక్ నిర్వాహకుడు తాడేపల్లి నాగేశ్వరరావు, ముళ్ళపూడి సుభద్ర దేవి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎం.వీ.ఆర్జీ.ఆర్ కళాశాలలో ఆద్రిత 2026 జాతీయ స్థాయి ఉత్సవాలు ప్రారంభం




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం. మార్చి 11 :** విజయనగరం మాన్సాస్ సంస్థకు చెందిన ఎం.వీ.జీ.ఆర్ కళాశాలలో గురువారం ఆధ్రిత 2026 పేరుతో జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక క్రీడా ఉత్సవాన్ని నిర్వహిస్తోంది.
ఈ జాతీయ స్థాయి ఉత్సవంలో 30కి పైగా సాంకేతిక, సాంస్కృతిక మరియు క్రీడా పోటీలు జరగనున్నాయి. ఈ ఉత్సవంలో తమ ప్రతిభను ప్రదర్శించడానికి పలు కళాశాలల నుండి 4వేల 5వందల మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో హ్యాకథాన్, కోడ్ అన్వేషణ, రోబో రేస్, డ్రోన్ ఛాలెంజ్ వంటి సాంకేతిక పోటీలతో పాటు వాలీబాల్, బాస్కెట్‌బాల్, త్రోబాల్ వంటి పోటీలు వీటితో పాటు నృత్యం, పాటలు, లఘు చిత్రాల పోటీలు, ఫ్యాషన్ షో ప్రధాన పోటీలలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించున్నారు.
ఈ పోటీలలో పాల్గని విజేతలుగా నిలిచిన హ్యాకథాన్ కోసం 1.5 లక్షల వరకు నగదు బహుమతిని ప్రకటించగా ఈ ఉత్సవంలో 30 కి పైగా పోటీలకు 6 లక్షల వరకు నగదు బహుమతులు అందించనున్నారు. 12వ తేదీ గురువారం మొదలై 13వ తేది శనివారం ముగియనున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా ఎం.వీ.జీ.ఆర్ విద్యార్థులు బ్లాక్ చైన్ టెక్నాలజీని ఉపయోగించి డిజిటల్ ఆధ్రిత నాణేలను అభివృద్ధి చేసారు. ఈ నాణేలను ఆధ్రిత పోటీల్లో నమోదు చేసుకున్న వారికి డిజిటల్ ఆధ్రిత నాణేలను ఇచ్చి, ఆ నాణేలను రీడీమ్ చేయడం ద్వారా ఉత్తేజకరమైన మర్చండైజ్ బహుమతులను గెలుచుకునేలా ఏర్పాటు చేసారు. ఈ సాంకేతికత మరియు డిజిటల్ నాణేలను ఏ కార్యక్రమంలో దేశంలోని ఏ కళాశాలలు ఎటువంటి ఉత్సవానికి ఎప్పుడూ ఇటువంటి నాణేలను ఉపయోగించలేదు దీంతో మొదటిసారిగా ఎం.వీ.జీ.ఆర్ విద్యార్థులు సాంకేతికత మరియు డిజిటల్ అభివృద్ధి చేసిన నాణేలను ఈ కార్యక్రమంలో వినియోగించడం ద్వారా మరో కొత్త ఒరవడిని సృష్టించనున్నారు.
నేటి ఉదయం 10 గంటలకు జరిగే ప్రారంభోత్సవానికి విజయనగరంలోని జె.ఎన్.టి.యు–జి.వి వైస్–ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.వి సుబ్బారావు ముఖ్య అతిథిగా మరియు మాన్సాస్ కరస్పాండెంట్ ప్రొఫెసర్ ఎమెరిటస్ కె.వి.ఎల్ రాజు గౌరవ అతిథిగా హాజరై ఉత్సవాలను ప్రారంభించనున్నారు. .

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందే






- గంగవరం సెంటర్‌లో ముమ్మరంగా వాహన తనిఖీలు
- అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి

**గంగవరం, పెన్ పవర్ మార్చి 11:** వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందేనని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి నరసింహమూర్తి హెచ్చరించారు.గంగవరం సెంటర్‌లో బుధవారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తూ ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహం మూర్తి,గంగవరం ఎస్ఐ వెంకయ్య సిబ్బందితో కలిసి ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఒకే వాహనంపై ముగ్గురు ప్రయాణించడం (ట్రిపుల్ రైడింగ్) ప్రమాదకరమని పోలీసులు సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపడం (డ్రంకన్ డ్రైవ్) వల్ల జరిగే ప్రమాదాల గురించి వాహనదారులకు వివరించారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సీఐ నరసింహం మూర్తి సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీసులు పలువురు వాహనదారులను ఆపి వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించడంతో పాటు హెల్మెట్ ధరించని వారికి సూచనలు ఇస్తూ అపరాధ రుసుములు విధించారు . ప్రజల భద్రత దృష్ట్యా ఇలాంటి తనిఖీలు తరచుగా కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగవరం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## రంపఎర్రంపాలెం జడ్పీ హై స్కూల్ కు ఫర్నిచర్,, పరీక్ష కిట్లు బహుకరణ.



**గోకవరం పెన్ పవర్ మార్చి 11:--** గోకవరం మండలం లోని రంపయర్రంపాలెం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు పదో తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ డే పార్టీ హెచ్ఎం కలుం అబ్బులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 10 వ తరగతి విద్యార్థులు పాఠశాలకు రూ.12000/-వేల విలువచేసే బీరువాను సర్పంచ్ బాదంపూడి హర్షిత ప్రకాష్, ఎస్ ఎం సి చైర్మన్ గంటా శ్రీను, స్కూల్ మెట్ ప్రెసిడెంట్ కాకర విష్ణు,చేతుల మీదుగా స్వీకరించడం జరిగింది. అదేవిధంగా పాఠశాల పూర్వ విద్యార్థులు సాఫ్ట్వేర్ ఇంజనీర్లు అయిన పలివెల దేవిమనీషా, ఎలమంచిలి సాయిదుర్గ, పెనుగొండ స్మైలి లు రూ.8000/-లతో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు వ్రాయటానికి పరీక్ష కిట్లు విద్యార్థులకు జేసారు.ఈ సందర్భంగా పాఠశాల స్టాఫ్ సెక్రటరీ పెదిరెడ్ల రాజు మాట్లాడుతూ ఎస్ ఎస్ సి పరీక్షలులో మంచి ఉత్తీర్ణత సాధించి మంచి విలువ లతో ముందుకు వెళ్లాలని తెలియ జేసారు.ఉపాధ్యాయులు కె లక్ష్మీనారాయణ, వరలక్ష్మి, కిరణ్ బాబు, భాస్కరరావు,సుబ్బారావు, రాంబాబు, ప్రకాశ రావు దొర, బాల సుబ్రహ్మణ్యం, బాలు దొర, ఆదిరెడ్డి, రామకృష్ణ,పెనుగొండ కుమారి కుమ్మరి లక్ష్మీకాంతం, బాలు తదితరులు ఉన్నారు.

# మహిళల అభివృద్ధికి , భద్రతకు కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం



- తెలుగుదేశం నగర మహిళా అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు
- సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 11:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు, కోసూరి చండీప్రియ ఆధ్వర్యంలో పార్లమెం టరీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి, ఆర్యాపురం బ్యాంక్ డైరెక్టర్ తురకల నిర్మల, మాజీ కార్పొరేటర్ ద్వారా పార్వతి సుందరి, తెలుగుదేశం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు కప్పల వెలుగు కుమారి నేతృత్వంలో దినోత్సవ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక అల్యూమినియం హాలు లో బుధవారం జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో సిటీ ఎమ్మెల్యే రెడ్డి శ్రీనివాసు,(వాసు ) జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్ని కృష్ణ ,మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, మాజీ మేయర్ ఆదిరెడ్డి వీరరాఘవమ్మ, నగర పార్టీ నాయకులు, మహిళలు, క్యాడర్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు మాట్లాడుతూ, నేడు మహిళలు అన్ని రంగాల్లోనూ సత్తా చాటుతున్నారని, ఆనాటి ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు నాయుడు, లోకేష్ మహిళల అభ్యున్నతి కోసం ఎంతో ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. మహిళల భద్రత కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నగరంలో మహిళల భద్రత కోసం అసాంఘిక శక్తులను, గంజాయి, బ్లేడ్ బ్యాచిలు వేరేస్తున్నామని వారిలో మార్పు రావాలని, లేదంటే చట్టపరంగా మరింత కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాలికలకు గర్భాశయ క్యాన్సర్ రాకుండా హెచ్పీవీ వ్యాక్సిన్ ఉచితంగా వేస్తున్నామని అన్నారు. నగరంలో రూ .80 లక్షలతో 1300 విద్యుత్ లైట్లు వేయించామన్నారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ, రానున్న రోజుల్లో ఆడపిల్లలకే బంగారు భవిష్యత్తు ఉందని బాలికలను, మహిళలను ప్రోత్సహించాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ, పార్టీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లోకేష్ లు మహిళల పక్షపాతిగా వారి అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నారని, మహిళలందరూ మద్దతుగా నిలవాలని కోరారు. గన్నీకృష్ణ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎమ్మెల్యేలుగా నిలిచేందుకు సంసిద్ధం కావాలన్నారు.
అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడాకారులకు సత్కారం
ఈ సందర్భంగా బాలికల కోలాటం నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నగర విద్యాసంస్థలకు చెందిన పలు క్రీడ అంశాల్లో జాతీయ , అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచి నగరానికి వన్నె తెచ్చిన బాలిక క్రీడాకారులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు తో పాటు ముఖ్య అతిథులు ఘనంగా సత్కరించి నగదు బహుమతి అందజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీల్లో నీ సీనియర్ మహిళా నాయకురాళ్ళ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిమ్మలపూడి గోవింద్, కుడుపూడి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో భద్రపరిచిన పది ఎగ్జామ్ పేపర్లు

**వై రామవరం,పెన్ పవర్, మార్చి 11:** ఈనెల 16వ తేదీ నుండి జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన పరీక్ష పేపర్లు వై రామవరం పోలీస్ స్టేషన్ లో బుధవారం డిపాజిట్ చేయడం జరిగిందని ఎస్సై పృథ్వి యాదవ్ తెలిపారు.
ఆరు పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.
యార్లగడ్డ ఆశ్రమోన్నత బాలికల పాఠశాల నుండి 37 మంది విద్యార్థినిలు, దాలిపాడు పాఠశాల నుండి 35 మంది, కస్తూర్బా గాంధీ విద్యాలయం నుండి 41 మంది, పనసల పాలెం ఆశ్రమ పాఠశాల నుండి 37 మంది, వై. రామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 6 మంది విద్యార్థులు, వెదురు నగరం విశ్వహిందూ పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 12 మంది విద్యార్థులు యార్లగడ్డ బాలికల ఆశ్రమ పాఠశాల పరీక్షా కేంద్రంలో పరీక్షలు వ్రాయనున్నట్లు తెలిపారు. ఈ విషయమై ఎంఈఓ 2 జోగేశ్వరరావును వివరణ కోరగా సీఎస్ డివోలు ఎవరో తెలియదని, ఏ ఏ పాఠశాల నుండి ఎంతమంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు త్వరలో తెలియజేస్తామని అనడం విశేషం.

# గుర్తేడులో మొదటి పీజీ ఆర్ఎస్ నిర్వహణ




**వై రామవరం/ గుర్తేడు, పెన్ పవర్, మార్చ్ 11 :** గుర్తేడు మండలం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా బుధవారం పి జి ఆర్ ఎస్( ప్రజా సమస్యల పరిష్కార వేదిక ) కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో కే.బాపన్న దొర తెలిపారు.
మొదటిసారిగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి 13 ఫిర్యాదులు అందజేయని ఎంపీడీవో తెలిపారు. రహదారుల కోసం నాలుగు, హౌసింగ్ కాలనీల కోసం రెండు, ఇరిగేషన్ కు సంబంధించి రెండు, రెవెన్యూకు రెండు, స్కూల్ టీచర్, ఆశా వర్కర్, పింఛన్ కోసం ఒక్కొక్క దరఖాస్తు వచ్చాయని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. పి జి ఆర్ఎస్ కార్యక్రమంలో గుర్తేడు సర్పంచ్ జి. దుష్యంతుడు, ఏపీవో, సర్వేయర్, వెలుగు సిసి,ఏ బి ఎఫ్, పంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారని తెలిపారు.

# హెచ్ పి వి వ్యాక్సినేషన్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే




**జీలుగుమిల్లి, పెన్ పవర్, మార్చి 11;** మహిళల్లో పెరుగుతున్న గర్భాశయ క్యాన్సర్ ను నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతూ హెచ్ పి వి వ్యాక్సినేషన్ను ప్రారంభించిందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. బుధవారం జీలుగుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ పి వి వాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళల ఆరోగ్యం, సంక్షేమం కు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ వ్యాక్సినేషన్ ద్వారా మహిళలను ముందస్తుగా ఈ ప్రమాదకర వ్యాధి నుండి రక్షించవచ్చని అన్నారు. వైద్య సిబ్బంది గ్రామాలలోకి వెళ్లి మహిళలకు దీనిపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం అంకన్న గూడెం గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త పైదా గోపాలకృష్ణ ఆకస్మిక మృతి చెందడంతో కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో సురేష్, వైద్యాధికారి మణికంఠ, తహసిల్దారు జి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో కే వెంకటలక్ష్మి, జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, కూటమి నాయకులు సిరి శ్రీను, కోల మధు, గుడెల్లి లక్ష్మీనారాయణ, సాంబ, బండారు అనిల్, మురళి, వైద్య సిబ్బంది కూరం ప్రసాదు, ఎస్ మంగ తదితరులు పాల్గొన్నారుద

## బాలికలకు కూనవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు హెచ్ పి వి టీకా



**కూనవరం,పెన్ పవర్,మార్చి 11.** గర్భాశయ ముఖద్వారా (సర్వైకల్) క్యాన్సర్ నుంచి14 సంవత్సరాల బాలికల రక్షణ కోసం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు చెలికాని ఉమా ఆధ్వర్యంలో హెచ్ పి వి వ్యాక్సిన్ ను పిల్లలకు వేశారు. ఉమా మాట్లాడుతూ వ్యాధి సోకకుండా ముందస్తుగా బాలికలకు టీకా వేయడం ద్వారా వ్యాధి వ్యాపించకుండా ఉంటుందని ఈ ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ద్వారా ఈ వ్యాక్సిన్ ను బుధవారం నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని హై స్కూల్ పిల్లలకు వ్యాక్సిన్ చేయడం జరిగింది.ఎచ్చు రవి మాట్లాడుతూ 14 ఏళ్ల బాలికలు ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేసుకుని క్యాన్సర్ బారిన పడకుండా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజీవ్,హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్,హెల్త్ అసిస్టెంట్ వెంకటేష్,ఏఎన్ఎం,ఆశా వర్కర్లు,ఎమ్ ల్ హెచ్ పి పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com